తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
02 జూలై 2026

## వీడిపోనిది స్నేహమొక్కటే.!



- జీవితంలో మధుర జ్ఞాపకం స్నేహం
- ఎప్పటికీ వీడిపోలేనిది మధురమైన బంధం
- నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

రాజోలి,ఆగస్టు 1(జనంసాక్షి): ఆస్తులను ఆర్జించినవాడు కాదు.. ఆప్తులను సంపాదించుకున్నవాడు నిజమైన అదృష్టవంతుడు. ఎవరి సమక్షంలో మన బాధలు సగం అవుతాయో.. ఎవరి కారణంగా మన ఆనందం రెట్టింపు అవుతుందో వారే అసలైన స్నేహితులు. ప్రపంచమంతా నిన్ను వదిలిపెట్టి నా నీకు తోడుండేవాడే నిజమైన స్నేహితుడు. మానవ బంధాలన్నీ ఆర్థిక సంబంధాలతో ముడిపడుతున్న ఈ ఆధునిక కాలంలో స్వచ్ఛమైన స్నేహం కోసం తాపత్రయపడే వాళ్లెందరో ఉన్నారు. యాంత్రిక జీవనంతో ఉరుకులు, పరుగులతో కాలం వెళ్లదీస్తున్న చాలామందికి ఊరటనిచ్చే అంశం..ఫేస్బుక్, వాట్సాప్ లాంటి నవీన ప్రచార మాధ్యమాలతో ఆత్మీయ మిత్రుల సందేశాలే కలిమి లేముల్లో నేనున్నాను..అనే విశ్వాసం ప్రకటించే మిత్రులను సంపాదించుకున్న వాళ్లు నిజంగా ధన్యులు. తడి హృదయంతో పొడిబారని వాక్యాలతో, ఆర్ద్రత పంచేవాళ్లు.. మనతోపాటు నడిచినంతమేర నవ్వులపువ్వులు పూయించేవాళ్లే స్నేహితులంటే..నేడు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మమతలు పంచే చెలిమి గురించి 'జనంసాక్షి ' ప్రత్యేక కథనం.

**మరపురాని బాంధవ్యం.!**

మనిషి పొందిన గొప్పవరం.. స్నేహం. ఈ బంధం గురించి స్ఫూర్తి నిచ్చే పురాణగాథలు, నేటి కథలు ఎన్నో ఉన్నాయి. రామాయణం, మహాభారతం, భాగవతం వంటి ఇతిహాసాలతోపాటు అష్టాదశ పురాణాలు, పంచతంత్ర కథల్లో కూడా స్నేహమాధుర్యం వెల్లివిరిసింది. శ్రీకృష్ణుడు కుచేలుడు, కర్ణుడు సుయోధనుల చెలిమి స్నేహబంధం విలువను, గొప్పతనాన్ని చాటుతాయి. ప్రతి ఒక్కరి జీవన ప్రస్థానంలో స్నేహ సమీరం మనసును తాకుతూనే ఉంటుంది. జీవిత ప్రయాణంలో సేద తీర్చే చెట్టునీడలు స్నేహబంధాలు. మంచి నేస్తం ఉంటే జీవితానికి చక్కని మార్గదర్శకుడు ఉన్నట్లే.

**ఆన్లైన్ వేదికల్లో 'దోస్తీ'...**

కాలం మారింది. స్నేహితుల దినోత్సవం స్వరూపమూ మారుతూ వస్తోంది. ఫ్రెండ్షిప్‌డే నాడు స్నేహితులు పరస్పరం కలుసుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకొని గ్రీటింగ్ కార్డులు అందించుకునే రోజులు పూర్తిగా తగ్గిపోయాయి. ఇప్పుడంతా ఆన్లైన్. చివరికి స్నేహభావాన్ని కూడా ఆన్లైన్‌లోనే పంచుకుంటున్న రోజులివి. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విటర్, చాట్‌బాక్స్ తదితర ఆన్లైన్ వేదికలు స్నేహ వారధులను పెంచుతున్నాయి. కానీ ప్రమాదాలూ వాటి వెన్నంటే ఉంటున్నాయి.

## స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు1 (జనంసాక్షి): స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దానికి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఎస్ డబ్ల్యు ఎం రూల్స్ 2026లో భాగంగా నాలుగు విధాల చెత్త సేకరణ విధానం గురించి జిల్లా కలెక్టర్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఇందులో గ్రీన్ కలర్ డబ్బాలో తడి చెత్త,బ్లూ కలర్ డబ్బాలో పొడి చెత్త,రెడ్ కలర్ డబ్బాలో శానిటరీ వేస్ట్, బ్లాక్ డబ్బాలో స్పెషల్ కేర్ వేస్ట్ వేసే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలో అమలుకావాలని ఎంపీవోలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, డి.ఆర్డిఓ, ఎంపిఓలు, స్వచ్ఛభారత్ మిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి నూతన సాఫ్ట్‌వేర్

- భూ రీసర్వే గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి): భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో రూపొందిస్తున్న నూతన సాఫ్ట్‌వేర్‌పై జాయింట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లక్ష్మీ ప్రసన్న, ఎన్ఐసీ సైంటిస్ట్ సీసీ సంధ్య, ఏడి ల్యాండ్ రికార్డ్స్ కిషన్‌లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, భూ రీసర్వే జరిగిన గ్రామాల్లో భూ పహాణికి సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుందని తెలిపారు. నిజమైన పట్టాదారు ఎవరు, భూమిపై ఎవరు సాగులో ఉన్నారు, భూ పహాణి, కాస్రాలో నమోదైన వివరాలు, ఇతర భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మెదక్ మండలం కోమటూరు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి డిజిటల్ సర్వేను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు మెదక్ మండలం కోమటూరు గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జైలు సూపరింటెండెంట్‌గా దార్ల కాళిదాస్ పదవీ బాధ్యతలు

- జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జైలు సూపరింటెండెంట్ దార్ల కాళిదాస్



మహబూబ్‌నగర్, రూరల్ ఆగస్టు 1 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా, జిల్లా సబ్ జైళ్ల అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దార్ల కాళిదాస్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను మర్యాద పూర్వకంగా కలిశారు1999 బ్యాచ్‌కు చెందిన జైళ్ల శాఖ అధికారి అయిన ఆయన బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైళ్ల శాఖలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా క్రమశిక్షణ, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ఖైదీల సంక్షేమం, పునరావాస కార్యక్రమాల సమర్థ అమలుకు కృషి చేస్తామని తెలిపారు. జైళ్లలో సానుకూల వాతావరణం నెలకొల్పడంతో పాటు ఖైదీలలో నైపుణ్యాభివృద్ధి, సామాజిక పునరావాసానికి అవసరమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.దార్ల కాళిదాస్ గతంలో చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో విధులు నిర్వహించారు. అలాగే చర్లపల్లి కేంద్ర కారాగారం, ఓపెన్ జైలు తదితర జైళ్లలో వివిధ హోదాల్లో పనిచేసి విశేష పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీ శశికాంత్ చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో దార్ల కాళిదాస్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు.

## వనపర్తిలో ఆగస్టు 31 వరకు పోలీస్ యాక్ట్-30 అమలు

- అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి): జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆగస్టు 1 నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్–1861లోని సెక్షన్–30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు.

ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో, ముందస్తు పోలీసు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ఊరేగింపులు, భారీ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచిన సంస్థలు, సంఘాలు, వ్యక్తులు సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని పేర్కొంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## క్రీడాకారులు నైపుణ్యాలతో లక్ష్యాలను చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్






గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనంసాక్షి);

క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు క్రీడాకారులు నైపుణ్యాలను పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

శనివారం గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ఎస్ఆర్ విద్యా నికేతన్‌లో జూలై 29న ప్రారంభమైన సీబీఎస్ఈ సౌత్ క్లస్టర్ 7వ బాలుర వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ టోర్నమెంటులో పెద్ద ఎత్తున పాల్గొన్నప్పటికీ నిర్వాహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్రీడలను విజయవంతం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి, విజేతలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ విభాగాల వారీగా విజేతలు, రన్నర్స్‌కు కలెక్టర్ పతకాలు, ట్రోఫీలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ పాఠశాలల పరిశీలకులు శేషు,డైరెక్టర్ రాముడు, ప్రిన్సిపల్ గోన సునీత, ఇతర ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు అవకాశం

• **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును భారత ఎన్నికల సంఘం ఆగస్టు 10, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆగస్టు 10లోపు సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా ఫారాలు సమర్పించాలని కలెక్టర్ కోరారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 78 శాతం పూర్తయిందని వెల్లడించారు. అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా ఆగస్టు 10 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17, 2026న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుంది. అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారు. వాటిని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలించి అక్టోబర్ 15 వరకు పరిష్కరించి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి అర్హత గల ఓటరు పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని బూతుల పరిశీలన: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు

**మెదక్ టౌన్, ఆగష్టు 01(జనంసాక్షి):** మెదక్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు పట్టణములోని పలు పోలింగ్ బూతులను సందర్శించి జరుగుతున్న ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్లు 152, 146, 147, 138, 139, 157, 166, 173, 133లను వీటిలో కొన్ని బూతుల్లో 100 శాతం, మరికొన్ని బూతుల్లో 99 శాతం, 98 శాతం మేర ఎన్యుమరేషన్ పూర్తి కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. బీఎల్ఓలు కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తూ ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు. ఇంకా పూర్తి కాని బుతులలో ఓటర్లను గుర్తించి, వారిని సంప్రదించి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని బీఎల్ఓలు, బీఎల్ఏ-2లకు సూచించినట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

గత నెల రోజులుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తమ వ్యక్తిగత సమయాన్ని వెచ్చిస్తూ ప్రతి బూతులో ఎన్యుమరేషన్ కార్యక్రమానికి సహకరిస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని అభినందచ్చారు. ప్రజాస్వామ్యాన్ని ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు నాయన ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా నాయకులు భిక్షపతి, కిషన్,





బూత్ అధ్యక్షులు, బీఎల్ఏ-2లుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సదాశివపేటలో విద్యార్థులతో 'క్యాచ్ ది రైన్' ప్రతిజ్ఞ





**సదాశివపేట, ఆగస్టు 1(జనంసాక్షి):** భారత ప్రభుత్వ 'క్యాచ్ ది రైన్-జల్ సంచయ్ జన భాగిదారి (జెఎస్ జెబి) కార్యక్రమంలో భాగంగా శనివారం సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 254 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 79 మంది బాలురు, 175 మంది బాలికలు ఉన్నారు.

అనంతరం మున్సిపల్ కమిషనర్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ), పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో 'క్యాచ్ ది రైన్' ప్రతిజ్ఞ చేయించారు. పాల్గొన్న విద్యార్థులకు కమిషనర్ ధ్రువపత్రాలు అందజేశారు.

ప్రతి నీటి బొట్టును సంరక్షించడం ద్వారా భావితరాలకు నీటి భద్రత కల్పించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద శాతం సర్ పక్రియ పూర్తిచేసిన బీఎల్ఓలను సన్మానించిన బిజెపి నాయకులు




**చేర్యాల, ఆగస్ట్ 01(జనంసాక్షి):** సర్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రవాస్ అభియాన్‌లో భాగంగా చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా చేర్యాల మండలం కేంద్రంలోని కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, నాగపురి, శబాష్ గూడెం, తాడూరు, చిట్యాల, అర్జుంపట్ల గ్రామాలను పర్యటించి వందశాతం పూర్తయిన గ్రామాలలోనీ బిఎల్ఓ లను భారతీయ జనతా పార్టీ బిఎల్ఏ -2లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముస్కీర్ నర్సింలు, ముచ్చెంతల సిద్ధారెడ్డి, మన్నె సత్యవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, మడికొండ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి,కేతోజు చంద్రశేఖర్ చారి, నాగపురి గ్రామ ఉప సర్పంచ్ ఆవుల సందీప్ కుమార్,రాంపూర్ ఉపసర్పంచ్ నిమ్మ లక్ష్మారెడ్డి, చేర్యాల మండలం కార్యదర్శి పొల్లోజు రవిచారి, గంధాల సత్యనారాయణ, చల్ల బాల్రెడ్డి,బూత్ అధ్యక్షులు జాలిగామ రమేష్, గాలిపల్లి రవీందర్ రెడ్డి, ఆకుల దినేష్,కేతోజి సాయికుమార్ చారి,దేవులపల్లి శ్రీకాంత్, జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



**శివ్వంపేట, ఆగస్ట్ 1(జనంసాక్షి):** శివ్వంపేట మండలం చండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉషాగారి ఆంజనేయులు ఇటీవల మృతిచెందగా శనివారం వారి కుటుంబానికి శివ్వంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, రూ. 5 వేలు అలాగే చండి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డిగారి ఆంజిరెడ్డి రూ. 5వేల చొప్పున మొత్తం రూ. 10వేలను గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ చేతులమీదుగా పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్త కుటుంబానికి తాము అండగా ఉంటామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, సందిల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటి అధ్యక్షులు ముత్యంరెడ్డి, మోహన్ రెడ్డి, ఏనుగు బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కవులు కళాకారులు

**చేర్యాల, ఆగస్టు 01(జనంసాక్షి):**
చేర్యాల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కళాకారుడు అంబటి అంజయ్య గౌడ్ రాయవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి సిద్దయ్య గౌడ్ మాతృమూర్తి అంబటి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం, టిఎస్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు పిల్లిట్ల శ్యామ్ సుందర్, నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు శనివారం రోజు పరామర్శించారు.ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో కవులు కళాకారులను ఎంతో చేరదీసిందని ఆమె మృతి చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంతాప సభ కవులు కళాకారులతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు, కార్యక్రమంలో పిన్నింటి సాయిలు, విధుమౌళి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి

# కదిలిన మున్సిపల్ అధికారులు..

• **చేర్యాలలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అధికారులు, కౌన్సిలర్లు**




చేర్యాలలో త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

**చేర్యాల, ఆగస్టు 01 (జనంసాక్షి):** 'చేర్యాలలో తృటిలో తప్పిన పెను ప్రమాదం ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా' అనే శీర్షికతో శనివారం "జనంసాక్షి" దినపత్రికలో ప్రచురితమైన కథనం అధికారులను కదిలించింది. చేర్యాల అంగడి బజార్ నుండి పెద్దమ్మగడ్డకు వెళ్లే రహదారిపై శుక్రవారం పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైన విషయంపై జనంసాక్షిలో కథనం ప్రచురించిన వెంటనే మున్సిపల్ అధికారులు,స్థానిక కౌన్సిలర్లు రంగంలోకి దిగారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు వెంటనే మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న మోరి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు జనంసాక్షి ద్వారా ప్రచురణ చేయడంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా మట్టి పోసినట్లు తెలిపారు. త్వరలో శాశ్వత మరమ్మతులు చేపట్టి, రహదారి వెడల్పు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. జనంసాక్షి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్తుందని, అందుకే అధికారులు వెంటనే స్పందించారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగితేనే స్పందించకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కున్సీ గ్రామ సమస్యలు పరిష్కరించాలి

• **మంత్రిని కలిసిన అఖిల పక్ష నాయకులు**



**కృష్ణ, ఆగస్టు01 (జనంసాక్షి):** కృష్ణ మండలంలోని కున్సి గ్రామ సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ అఖిలపక్ష నాయకులు శనివారం హైద్రాబాద్‌లో మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి విన్నవించారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యల గురించి సర్పంచ్ మ్యకల్ సురేష్ మంత్రికి వివరించారు. గ్రామంలో ప్రధాన సమస్యలైనటు వంటి సీసీ రోడ్డు నిర్మాణానికి రోడ్ల డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలన్నారు. 1,6, 7,9, 10 వార్డులలో కొత్త సిసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, మా గ్రామ భౌగోళిక పరిస్థితుల కారణంగా గ్రామం దిగువ ప్రాంతంలో ఉండటంతో వర్షాకాలంలో వరద నీరు రావడంతో ఇండ్లు మునుగు తున్నాయనీ దీని కోసం లాల్ సాబ్ నుండి చెక్ పోస్ట" వరకు ఊరు అలుగు నుండి బక్లెట్ చెరువు వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేపట్టాలనీ,గ్రామ ప్రజల జనాభా దృష్ట్యా కొత్త 60 కే ఎల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, పేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలంటి ఇల్లు తప్పనిసరిగా ఉండాలనీ అందుకోసం మా గ్రామానికి అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,గ్రామంలో విద్యు త్ స్తంబాల సమస్య చాలా ఉన్నది వాటి పరిష్కారానికి 50 కొత్త స్తంబాలు వేయించాలని, మా ఊరి నది మధ్యలో కిలోమీటర్ మేర ఆర్ అండ్ బి రోడ్డు దెబ్బతిన్నదనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి మరమ్మత్తులు చేయించాలని,అతిపురాతనమైన వేణుగోపాల స్వామి ఆలయ కోనేరు, కల్యాణ మంటపం కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయించాలని మంత్రికి వివరిస్తూ కోరారు. ఈ అంశాల పట్ల మంత్రి దాదాపు గంట సమయాన్ని కేటాయించి అన్ని అంశాల పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల్ సురేష్, ఉప సర్పంచ్ ఉప్పరి రమేష్, గ్రామ పెద్దలు రామ్ చందర్, కిరప్ప, నాగిరెడ్డి, శరణప్ప, మహాదేవ్, నాగేంద్రప్ప, రామ లింగప్ప, విజయ్ భాస్కర్, సోమశేఖ గౌడ్, నల్లె నర్సప్ప, నీలకంత రావు, శరణప్ప, చంద్రశేఖర్, కిరప్పా, నగప్ప, బీరప్ప మ్యాకల్ బిమ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



## మాలలు ఐక్యంగా పోరాడాలి

• మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

నర్సాపూర్, ఆగస్టు 1(జనంసాక్షి):మాలలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పిలుపునిచ్చారు. రోస్టర్ పాయింట్లను సవరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నర్సాపూర్ పట్టణంలోని యాదవ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ మాలల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు మాలల హక్కులను విస్మరిస్తున్నాయని, మాల విద్యార్థుల భవిష్యత్తు కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మాలల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకుడు పి. శంకర్ మాట్లాడుతూ రోస్టర్ పాయింట్లను 22 నుంచి 12కు సవరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఎంసీఏఫ్ రాష్ట్ర నాయకురాలు శకుంతల మాట్లాడుతూ రోస్టర్ పాయింట్లకు వ్యతిరేకంగా పోరాటంతో పాటు వ్యాపార రంగంలోనూ మాలలు ముందుకు రావాలని సూచించారు. రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగిందని విమర్శించారు. బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా లభించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీఎఫ్ జిల్లా కన్వీనర్ జెల్ల సుధాకర్, మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, యువత అధ్యక్షుడు దాడిగా నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల ఆనంద్, సామల అశోక్, నర్సాపూర్ కౌన్సిలర్ లలిత–భిక్షపతి, మాల మహానాడు మండల అధ్యక్షుడు గోవు యాదగిరి, మైసయ్య, పెంటయ్య, యాదగిరి, సర్పంచులు శ్రీహరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి..

గండీడ్,ఆగస్టు 01(జనంసాక్షి): విద్యుత్ తీగ తొక్కి రైతు మృతి చెందిన ఘటన గండీడ్ మండలంలోని, జిన్నారంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గండీడ్ మండల పరిధిలోని, జిన్నారం గ్రామానికి చెందిన కావలి పెంటయ్య (58)శుక్రవారం రాత్రి తన పొలానికి వెళ్లగా,ఈక్రమంలో పొలంలో పడివున్న విద్యుత్ తీగను తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య కావలి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహ్మదాబాద్ ఎస్ఐ,శేఖర్ రెడ్డి తెలిపారు.

### నాయకత్వ లక్షణాలు-

## నమూనా ఓటింగ్ విధానం



రాజాపూర్, ఆగస్టు 1(జనంసాక్షి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగారెడ్డిగూడ నందు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించడంలో భాగంగా నమూనా స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాటు చేసి శనివారం ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీమతి విజయ కుమారి , మండల విద్యాధికారి సుధాకర్ గ్రామ సర్పంచ్ రేవతి, ఉపసర్పంచ్ యాదయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,అశోక్ కుమార్, మంజుల, విష్ణువర్ధన్ గౌడ్, ఉదయ్ కుమార్, రాధాదేవి, మాధవి, జానకమ్మ, శివప్రసాద్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిఇఒ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న విద్యార్థులతో ముచ్చటిస్తూ నేను ఓటు వేయాలనుకుంటున్న నాకు ఓటు హక్కు ఉందా ఒకవేళ ముందే నా ఓటును ఎవరైనా వేసినచో నాకు అవకాశం ఇస్తారా అంటూ పిల్లలనుండి సమాధానాలు రాబట్టారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులతో వివిధ సబ్జెక్టుల పైన ఉపాధ్యాయులు ఎలా చెప్తున్నారు? ఎలా చదువుతున్నారు, ముందు నుంచే ప్రణాళిక బద్ధంగా చదవాలంటూ తెలియజేశారు.

## మానసిక ఆరోగ్య భద్రతా వారోత్సవాలు ఆగస్టు 4 నుంచి 10 వరకు

• ఉచిత కౌన్సెలింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
• మానసిక నిపుణులపై పెరుగుతున్న బాధ్యత: డా.ఎం.ఏ.కరీం



సంగారెడ్డి, ఆగస్టు 01 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సైకాలజికల్ అసోసియేషన్ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 4 నుంచి 10వ తేదీ వరకు మానసిక ఆరోగ్య భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం శనివారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఆధునిక జీవనశైలితో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వివిధ రకాల మానసిక సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సమాజాన్ని మానసికంగా బలోపేతం చేయడంలో సైకాలజిస్టుల పాత్ర మరింత కీలకమైందని ఆయన పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం, అవసరమైన వారికి నిపుణుల సలహాలు అందించడం ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యమన్నారు.

వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 4న బాల్యదశ ప్రాముఖ్యతపై, 5న విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, చదువుపై ఆసక్తి పెంపుదల అంశాలపై, 6న యువతకు భవిష్యత్ లక్ష్య నిర్దేశంపై, 7న బాలికలు, మహిళల మానసిక ఆరోగ్య సమస్యలపై, 8న పిల్లల పెంపకంపై తల్లిదండ్రులకు అవగాహన, 9న కుటుంబ, వ్యక్తిగత మానసిక సమస్యలు-పరిష్కారాలు, 10న వృద్ధాప్య మానసిక ఆరోగ్య సమస్యలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మానసిక నిపుణుల ద్వారా ఉచిత వ్యక్తిగత కౌన్సెలింగ్, కన్సల్టేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా, స్థానిక కార్యక్రమాల వివరాలకు 94404 88571, కేంద్ర హెల్ప్‌లైన్ 040–35717915 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# రాయన్‌పల్లి సమస్యపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

• మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల విమర్శలు



మెదక్ బ్యూరో, ఆగస్టు 1(జనంసాక్షి): రాయన్‌పల్లి వాగు, బ్రిడ్జి సమస్యపై మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్గం నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఈగ రాజు విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాయన్‌పల్లి వాగు, కట్ట, బ్రిడ్జి సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. రాయన్‌పల్లి బ్రిడ్జి దెబ్బతినడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. వందలాది ట్రాక్టర్ల ద్వారా రాయన్‌పల్లి కాలువ, బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడం వల్లే బ్రిడ్జి కుంగిపోయిందని ఆరోపిస్తూ, దీనికి అప్పటి పాలకులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ వెంటనే స్పందించి మంత్రులు, అధికారులతో చర్చించి రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2.31 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే రోహిత్ తన స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా నిధులు సమకూరుస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న యువ ఎమ్మెల్యేపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. గత పాలనలో ఇసుక దోపిడీ, అసైన్డ్ భూముల వ్యవహారాలు, నిధుల దుర్వినియోగం కారణంగా నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడిందని వారు ఆరోపించారు. మెదక్ నియోజకవర్గంలో ఏడుపాయల దేవస్థానం, కాకతీయుల కాలం నాటి ఖిల్లా, మెదక్ చర్చి వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ నిధులు కేటాయిస్తూ మెదక్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో తగిన సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెదక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి యాదగిరి గౌడ్, తిమ్మానగర్ సర్పంచ్ యాదగిరి, మంబోజిపల్లి సర్పంచ్ మానస రాములు, కాజీపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుదయ్య, నర్సింలు, యాదగిరి, చింతల వెంకట్, విజయ్, సాయిబాబా, ఎంఎస్ఎస్ఓ నాయకులు మధు పటేల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులలో గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు విజయవంతం



అడ్డాకుల, ఆగస్టు1 (జనంసాక్షి):

అడ్డాకుల మండల కేంద్రం పశు వైద్యశాలలో శనివారం సద్గురు సంకల్ప విద్యాపీఠ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం విజయవంతమైంది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడి ఏ హెచ్ శివానంద స్వామి డాక్టర్ మధుసూదన్ పశువైద్యాధికారి అశోక్ రెడ్డి కందూరు పశువైద్యాధికారి సింధుజ వేముల పశువైద్యాధికారి కరుణశ్రీ పశువుల డిసీస్ డయాగ్నస్టిక్ ల్యాబ్ మహబూబ్ నగర్ వారు అడ్డాకుల సర్పంచ్ దశరథ్ రెడ్డి కలిసి ప్రారంభించారు గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు కార్యక్రమంలో 200 గొర్రెలు 120 మేకలు 50 గేదెలకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అదేవిధంగా ఇంకా మిగిలిన పశువుల యజమానులు గొర్రెల యజమానులు మేకల యజమానులకు ప్రతిరోజు పశు వైద్యశాల ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్సలు నిర్వహిస్తామని డాక్టర్ మధుసూదన్ తెలిపారు ఈ కార్యక్రమంలో సద్గురు సంకల్ప విద్యాపీఠం అధ్యక్షులు కె.వి రాఘవన్ ప్రిన్సిపల్ జి రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హైమ వెటర్నరీ డిప్లమో విద్యార్థులు ఇన్టర్న్ వెటర్నరీ డాక్టర్లు. విజయ మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ కనకయ్య యాదవ్ శ్రీనివాసులు యాదవ్ ప్రశాంత్ రెడ్డి అచ్చితా రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపోచమ్మ ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలి

• జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్
• ఆదివారం జరిగే బోనాల మహోత్సవానికి భారీగా తరలిరావాలి
• విద్యుత్ కాంతులతో భారీ కటౌట్లతో ముస్తాబు
• సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు



కొడిపల్లి ఆగస్టు 01, (జనంసాక్షి):

మెదక్ జిల్లా కొడిపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న ఆషాఢ మాసం శ్రీ పోచమ్మ-ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని గ్రామస్తులు, మహిళలు, యువత, పెద్దలు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ కోరారు.

బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామదేవతల ఆలయాలను విద్యుత్ దీపాలతో దేవత మూర్తుల కటౌట్లతో అందంగా ముస్తాబు చేసి ఉత్సవాలకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

శనివారం విలేకరులతో మాట్లాడుతూ... గ్రామదేవతలైన శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు గ్రామస్తుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొండ శ్రీనివాస్ గుప్తా, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రత్యేక సవరణ గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు

- **అర్హులైన ప్రతి ఓటరు నమోదు చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి):** ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సమర్పణ గడువును ఎన్నికల సంఘం మరోసారి ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో నమోదు చేసుకోవాలని, అనర్హులు, మరణించిన వ్యక్తులు, ఒకే ఓటరు పేరు రెండుసార్లు నమోదైన వివరాలను గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేసి 100 శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

**సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్:**

1. ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సమర్పణకు చివరి తేదీ: 10-08-2026
2. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ: 10-08-2026
3. ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ: 17-08-2026
4. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కాలం: 17-08-2026 నుంచి 16-09-2026 వరకు
5. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం (నోటీసు కాలం): 17-08-2026 నుంచి 15-10-2026 వరకు
6. తుది ఓటరు జాబితాల ప్రచురణ: 19-10-2026



ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.


## నంగునూరు ఎంపీడీవోగా వి.ప్రభాకర్ రావు బాధ్యతలు స్వీకరణ



**నంగునూరు, ఆగస్టు1(జనంసాక్షి):** నంగునూరు మండలం ఎంపీడీవోగా బాధ్యతలను శనివారం రోజు వి.ప్రభాకర్ రావు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన బి.లక్ష్మప్ప శుక్రవారం రోజు పదవి విరమణ చేయడంలో ఆయన స్థానంలో ప్రస్తుతం సూపరిండెంట్‌గా పనిచేస్తున్న ప్రభాకర్ రావును ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ప్రజా పరిషత్ సిద్దిపేట ముఖ్యకార్యాలయ నిర్వహణాధికారి సి.రమేష్‌ఉత్తర్వులు జారీచేశారు.

## గురుపీఠంలో యదావిధిగా పూజలు

- **ఛైర్మన్ జిన్నారం.శివకుమార్ గౌడ్**



**శివ్వంపేట, ఆగస్టు 01 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం గూడురు గ్రామ శివారులోని శ్రీగురుపీఠంలో కొలువైన దేవతామూర్తులకు, మూల విగ్రహాలకు యధావిధిగా పూజ కంకైర్యాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీగురుపీఠం ఛైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ శనివారం తెలిపారు. జూలై 31న శ్రీగురుపీఠంలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రెవేశించి, హుండిలు పగులగొట్టి నగదు చోరికి పాల్పడడం పట్ల చింతిస్తున్నామని, యధావిధిగా స్వామివార్ల కు పూజారులు, నిత్య పూజలు కొనసాగించడం జరుగుతుందన్నారు. సాయిబాబా, దత్తాత్రేయస్వామి కృపతో పోలీసులు త్వరలోనే నిందుతుడిని గుర్తించి నగదును స్వాధీనం పరచుకోవాలని ఆశిస్తున్నట్టు ఛైర్మన్ శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్లకు యూనిఫామ్‌ల పంపిణీ

- **పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై అవగాహన**



**కొల్చారం, ఆగస్టు 1 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా కొల్చారం మండలం జలాల్‌పూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ లంబాడి దేవి సింగ్ ఆధ్వర్యంలో, ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, పంచాయతీ కార్యదర్శి మౌనిక సమక్షంలో జరిగిన సమావేశంలో గ్రామ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీలు, మురికి కాలువల శుభ్రత, కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రత్యేక నిధుల వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మధులత, గంగస్వామి, ప్రసాద్, రమేష్, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశా వర్కర్ నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, నాయకులు కిష్టయ్య, ఏసురాజు, ప్రభాకర్, మల్టీపర్పస్ వర్కర్లు ప్రభుదాసు, శ్రీహరితో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో ఉత్సాహంగా కొనసాగుతున్న పీఆర్టియూ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**నర్వ, ఆగస్టు 1(జనంసాక్షి):**
నర్వ మండలం కేంద్రం, మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండో రోజు శనివారం అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు సూరం వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఒక్క పీఆర్‌టీయూ సంఘంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుల హక్కుల కోసం, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూ అని కొనియాడారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పీఆర్‌టీయూలో సభ్యత్వం పొందడం ఒక వరం లాంటిదని, ప్రతి ఉపాధ్యాయుడూ ఈ సంఘంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్తులోనూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు సూరం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోడల హరీష్, గౌరవ అధ్యక్షులు రాఘవ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మల్లేష్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఉస్మాన్, జనార్ధన్, వీరేష్ బాబు, రవికుమార్, నాగరాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బషీర్, నరేష్, వీరేష్ బాబు, రవికుమార్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై..ఉరివేసుకుని ఆత్మహత్య



**నిజాంపేట, ఆగస్టు 1(జనంసాక్షి):** మద్యానికి బానిసై.. ఇంట్లో గొడవల పడి వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం చల్మెడలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అలకుంట గురువయ్య (50) మద్యానికి బానిసై.. డబ్బుల విషయంలో ఇంట్లో వాగ్వాదం జరిగి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## స్నేహంతో సంతోషమైన ప్రయాణం



**వడ్డేపల్లి, ఆగస్టు 01(జనంసాక్షి):** మంచి స్నేహితులు పక్కన ఉంటే మంచి ప్రయాణంలో జీవితం సాగిపోతుందని వడ్డేపల్లి సేవాసమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ అన్నారు శనివారం శాంతినగర్ లోని బాలుర వసతి గృహంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మంజునాథ్ రిహాన్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇళ్లల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్ పిలుపు**



**జడ్చర్ల, ఆగస్టు 1 (జనంసాక్షి):** భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ పిలుపునిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో క్యాచ్ ది రెయిన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాగసాల చెరువులో పూడికతీత (డిసిల్టేషన్) ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్, స్థానిక ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వర్షపు నీటిని వృథా చేయకుండా కాపాడే బృహత్ యజ్ఞంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, అరవింద, సుగుణమ్మ, బాలు, భరత్, నాగసాల వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మా బొరుసు ఆడుతున్న 9 మంది అరెస్ట్

- **రూ.7,910 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం**



**మెదక్ రూరల్, ఆగస్టు 1 (జనంసాక్షి):**
మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బొమ్మా బొరుసు ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ర్యాలమడుగు గ్రామంలోని కల్లు దుకాణం వెనుకవైపు కొందరు వ్యక్తులు బొమ్మా బొరుసు ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7,910 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన వారిలో శేఖర్, యాదగిరి, చంద్రశేఖర్, ప్రవీణ్, చంద్రం, కిష్టయ్య, పోలె లక్ష్మణ్, దుర్గేష్, నిఖిల్ ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, జూదం, పేకాట, బొమ్మా బొరుసు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత జూదం, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని ఎస్పీ తెలిపారు.

### తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను

## వెల్దుర్తిలోనే నిర్మించాలి.. లేకుంటే ఉద్యమిస్తాం

- కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన వెల్దుర్తి సర్పంచ్ నాయకులు



**వెల్దుర్తి, ఆగస్టు 1(జనంసాక్షి):** వెల్దుర్తి మండల కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోనే నిర్మించాలని వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నవీన్ పటేల్ చందు అనిల్ శేఖర్ గజం ప్రవీణ్ కుమార్లు శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా విద్యాధికారి విద్యాధికారి రాజులకు వినతి పత్రాలను సమర్పించారు. అనంతరం సర్పంచ్ ఆదర్శ్ మాట్లాడుతూవెల్దుర్తికి మంజూరైన ప్రభుత్వ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలో కాకుండా ఇతర గ్రామంలో నిర్మిస్తే ఊరు కోమని ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో నిర్మించాల్సిన పబ్లిక్ స్కూల్ ను మండలంలోని ఇతర గ్రామంలో నిర్మించేందుకు ప్రయత్నాలు అధికారులుదా రాజకీయ నాయకులుదా అర్థం కావడం లేదని ఇప్పటికైనా ఇలాంటి ప్రయత్నాలు అధికారులు రాజకీయ నాయకులు మానుకోవాలని ఆయన తెలిపారు వెల్దుర్తిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మించేం దుకు స్థలం కూడా అందుబాటులో ఉందని సర్పంచ్ అన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందించిన అధికారులు








**రాజాపూర్, ఆగస్టు 1 (జనంసాక్షి):** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి నుండి సింగమ్మగూడ వెళ్ళే రహదారికి ఇరువైపులా చెట్లు పొదలతో రోడ్డుకు అడ్డంగా కొమ్మలు వస్తున్నాయని, కథనం రావడంతో పంచాయతీ కార్య దర్శి ట్రాక్టర్‌తో రహదారి శుభ్రం చేయించారు.

దీంతో నిత్యం సింగమ్మగూడ, ఖానాపూర్, తిరుమలాపూర్, దాదాపు పది గిరిజన తాండాలకు వెళ్ళే రహదారి చెట్ల కొమ్మలను తొలగించి రహదారిని రకపోకలకు అనుకూలంగా చేయా డం. చాలా సంతోషం అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సంగారెడ్డిలో మాదిగ బోనాల

## కరపత్రం విడుదల చేసిన కంది సర్పంచ్

- చిన్నసాయి శ్రీరామ్

**సంగారెడ్డి, ఆగస్టు 01(జనంసాక్షి):**

ఆషాఢ మాసం సందర్భంగా ఆగష్టు 8న సంగారెడ్డి మాదిగ బోనాలు జయప్రదం చేయాలనీ కంది గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ అన్నారు.. శనివారం సంగా రెడ్డి ఐబీ లో మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్ గౌత మ్ మాట్లాడుతూ ఆషాఢమాసం సందర్భంగా మాదిగ సమాజం అందరు కలిసి అమ్మ వారికీ పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించా లని సంగారెడ్డి మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నిర్ణయించింది అన్నారు. బోనాల కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఐ.బి. నుండి అస్తబల్ తోటలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ, నల్ల పోచమ్మ తల్లీ ఆలయం వరకు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమం లో మహిళల బోనాలు, డప్పు కళాకారులూ, డీ.జే, జోగినిలు, పోతురాజుల ఆటపాటలతో



పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నాము అన్నారు. ఆగష్టు 8న జరిగే బోనాల పండుగ కార్యక్ర మంలో మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకు లు, డాక్టర్స్, అడ్వకేట్స్, అధికారులు, ఉద్యో గులు, జర్నలిస్టులు, మహిళాలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలనీ మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు. ఈ కార్యక్ర మంలో గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాం చందర్, దామగాళ్ల మురహరి, దిలీప్, మల్లే పల్లి శ్రీకాంత్,గంగేరి అనిల్, దప్పు సాయి రామ్, కొత్తపల్లి బాబులు, సాయి రామ్, విజయ్, ఉదయ్, కొత్తపల్లి అనిల్, సాయి కిరణ్, ఎల్. వేణు గోపాల్, పోతురాజ్ నవీ న్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్సపూర్‌లో ఘనంగా టిఆర్ఎస్ జెండా పండుగ

- పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు



**నారాయణపేట, ఆగస్టు 1(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కొడం గల్ నియోజకవర్గం, మద్దూర్ మండలం, పర్స పూర్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యం లో శనివారం జెండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి నీలి జనార్దన్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్, మద్దూర్ మండల అధ్యక్షులు రవి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, బాలచందర్ గౌడ్, నరేష్ , సంజీవయ్య , మాధవ్, ప్రసాద్, పాకీరప్ప, మహిపాల్, లాలప్ప, నర్సాపూర్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇతర జిల్లాల మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లా డుతూ, జిల్లాలో పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకిత భావంతో పనిచేయా లని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తూ వారి హక్కుల సాధన కోసం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుం దని తెలిపారు. అలాగే కొడంగల్ నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి నీలి జనార్దన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ రక్షణసేన పార్టీని బలోపేతం చేసి కవిత అక్కను తెలంగాణ ముఖ్యమంత్రిగా చూడడమే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా యువత అధ్యక్షులు మనోజ్‌గౌడ్ మాట్లాడుతూ, పార్టీ పంచ జన్యం కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్ర మం పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమేనని పేర్కొ న్నారు. మద్దూర్ మండల అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ మండ లంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్త రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయ కులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పుట్టిన బిడ్డకు మొదటి టీకా తల్లిపాలు

- బిడ్డకు తల్లిపాలు సంపూర్ణ ఆహారం
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.కృష్ణ



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 1 (జనంసాక్షి):** గర్భవతి ప్రసవించిన వెంటనే పుట్టిన బిడ్డకు ఒక గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వడం ఒక టీకా తో సమానం, బిడ్డకు ఆరు నెలల వరకు నీళ్ల విరోచనాలు, న్యూ మోనియా తదితర అంటూ వ్యాధులు రాకుండా కాపాడుతాయి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ తెలిపారు. శనివారం నాడు ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గర్భవతు లకు, బాలింతలకు అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ మాట్లాడుతూ, గర్భవతి ప్రశ్నించిన తర్వాత పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని, ఎట్టి పరిస్థితులు తేనే, చక్కెర, గ్లూకోస్ నీరు లాంటి ఇతర పానీయాలు ఇవ్వవద్దని, తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం, మొదటి మూడు రోజుల తల్లిపాలలో (ముర్రు పాలు) బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి దోహదపడుతుంది. బిడ్డ పుట్టిన 48 గంటల తర్వాత కొంతమంది పిల్లలు వచ్చే ఫిజియాలజి కల్ జాండీస్ తీవ్రత తగ్గుతుంది. తల్లి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుంది, బిడ్డలు భద్రత భావం పెరుగుతుంది. బిడ్డకు మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు భవిష్యత్తులో అధిక రక్తపోటు, మధుమేహం, ఊబ కాయం బారిన పడకుండా నివసించగలుగుతాం, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారాన్ని తల్లిపాలతో పాటు ప్రారంభించాలి. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి అండాశయ మరియు బ్రెస్ట్ క్యాన్సర్, ఎముకలు పేలుసు బారడం(ఆస్టియో పోరోసిస్)తదితర అనారోగ్య సమస్యల బారిన పడరు. తొందరగా బరువు తగ్గుతారు. ఆరు నెలల వరకు మళ్లీ గర్భం దాల్చకుండా గర్భం నిరోధకంగా ఉపయోగపడుతుంది అని డి ఎం హెచ్ ఓ అవగాహనకలిగించారు. తదనంతరం జిజిహెచ్ గైనకా లజిస్ట్ డాక్టర్ సౌమ్య బాలింతల్లో పాలు బాగా రావడానికి తీసుకోవ లసిన ఆహారము, ఇంత పరిమాణము లో నీరు తీసుకోవాలో తదితర విషయాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిజి హెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ అజీజ్, పీడియాట్రిషన్ డాక్టర్ సిరాజుద్దీన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ సురేష్ బాబు, డాక్టర్ కె రవికుమార్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ సృజన, ఇంచార్జ్ సిడిపిఓ నాగర్ కర్నూల్ శోభారాణి, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేణయ్య, ఎపీ ఓ లు బాదం రాజేశ్వర్, కోట్రనిరంజన్, డివి ఎల్ ఎం కుమార్, దివ్య, సూపర్వైజర్ మరియమ్మ, ఏఎన్ఎం నర్సింగమ్మ, హెల్త్ అసిస్టెంట్ తాళ్ల యాదగిరి, ఆశా కార్యకర్తలు మరియు అంగ న్వాడీ టీచర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

- కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్
- ఘనంగా మహమూద్ పాషా ఉద్యోగ విరమణ సన్మానం



**ఉర్కొండ, ఆగస్టు 01,(జనంసాక్షి);** ఉర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎండి మహమూద్ పాషా ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మహమూద్ పాషాను శాలువాతో సత్కరించారు.కార్యక్రమానికి ఉర్కొండ ఎస్సై రమాదేవి అధ్యక్షత వహించారు. సీఐ భీమ్ కుమార్ మాట్లాడుతూ మహమూద్ పాషా 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని సూచించారు. ఎస్సై రమాదేవి మాట్లాడుతూ, మహమూద్ పాషా సహోద్యోగులకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సహోద్యోగులు, పోలీసు సిబ్బంది మహమూద్ పాషా కు పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- మెదక్ జిల్లావ్యాప్తంగా పోలీసుల పరిశుభ్రత కార్యక్రమం
- ఐదు అంశాల విధానంతో పోలీస్ స్టేషన్లలో క్రమబద్ధీకరణ
- పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ ప్రజలకు మెరుగైన సేవలకు నాంది : జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు







**మెదక్ బ్యూరో, ఆగస్టు 1 (జనంసాక్షి):** జిల్లా పోలీసు కార్యాలయంతో పాటు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శనివారం విధుల్లో భాగంగా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలు, కార్యాలయ పరిసరాలు, దస్త్రాల గదులు, సందర్శకులు వేచి ఉండే ప్రదేశాలు, వాహనాల నిల్వ ప్రాంతాలను శుభ్రపరిచారు.
కార్యాలయాల్లోని దస్త్రాలు, రికార్డులను క్రమబద్ధీకరించి విభజన, సక్రమ అమరిక, శుభ్రత, ప్రమాణీకరణ, నిరంతర నిర్వహణ అనే ఐదు అంశాల విధానాన్ని అమలు చేశారు. అలాగే మొక్కలు నాటి, ఇప్పటికే ఉన్న మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణ చేపట్టారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి నిత్య బాధ్యత అని అన్నారు. పరిశుభ్రమైన, క్రమబద్ధమైన పోలీస్ స్టేషన్ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.
విధుల్లో భాగంగా చేపట్టే పరిశుభ్రత కార్యక్రమాలు, దస్త్రాల క్రమబద్ధీకరణ, ఐదు అంశాల విధానం అమలు వల్ల కార్యాలయాల పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో, క్రమశిక్షణతో నిర్వహించడం తమ బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు.
పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రతను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, కార్యాలయ దస్త్రాలు, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం,వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన, నాణ్య మైన పోలీసు సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి

- అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి




**పెద్ద శంకరంపేట, ఆగస్టు 1(జనంసాక్షి):** బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టిలో పాటు విద్యార్థినులకు అండగా పోలీసు అక్క నిలుస్తుందని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలీస్ అక్క కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మహిళలకు విద్యార్థినిలకు ఎలాంటి ఆపద కలిగిన కలిగిన వెంటనే పోలీసు అక్క నంబర్‌కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీస్ అక్కకు సంప్రదించాలని వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు సైబర్ ఆన్లైన్ మోసాల గురించి వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నర్సాపూర్, ఆగస్టు 1(జనంసాక్షి):** వనమహోత్సవం సందర్భంగా నర్సాపూర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం రెడ్డిపల్లి గ్రామ చెరువు గట్టుపై వెయ్యి ఈత మొక్కలను నాటారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చెరువు గట్టు అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్కల నాటకం చేపట్టారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ముస్తఫా, ఎక్సైజ్ ఎస్ఐ అరుణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. వనమహోత్సవం ద్వారా ప్రకృతి సంపదను సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది రవి, షాహెద్, మహేష్, గ్రామ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు, గౌడ సంఘ సభ్యులు, ఎఫ్ఏతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మరీనా ప్రభుత్వ బాలికల కళాశాల పరిస్థితి మారడం లేదు

- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**మెదక్ టౌన్, ఆగస్టు 01,(జనంసాక్షి):** మెదక్ పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింద మెదక్ పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నీరు రావడంతో పాటు పాములు కూడా రావడం జరుగుతుంది వర్షం పడితే కళాశాలకు వెళ్లే దారే లేదు విద్యార్థులని వారి సమస్యలు పట్టించుకునే పరిస్థితి మెదక్ పట్టణంలో లేదు స్థానిక ఎమ్మెల్యేకి కూడా సమస్య ఉందని తేల్వడం లేదా ఇప్పటికైనా అధికారులు ఎమ్మెల్యే స్పందించి కళాశాల వద్ద సమస్యను పరిష్కరించాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వాలు మరీనా ప్రభుత్వ బాలికల కళాశాల పరిస్థితి మాత్రం మారలేదు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా దానికి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే అధికారులు బాధ్యత వహించాలి అని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు ఇప్పటికైనా సమస్య పరిష్కారం చెయ్యకపోతే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సాయి బాబ్లు భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిగుమ్మల్ గ్రామంలో ఊరడమ్మ బోనాల వేడుకలు



**కోహిర్, ఆగస్టు1 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో గ్రామదేవత శ్రీ ఊరడమ్మ అమ్మవారి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై మోసుకుంటూ అమ్మవారికి సమర్పించగా, డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల జైజైధ్వానాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గ్రామ ప్రజలు అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. గ్రామంలో సుఖశాంతులు, సమృద్ధి, పాడిపంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ బోనాల ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కేంద్ర భూగర్భ నీటి వనరుల శాఖ అధికారులు పర్యవేక్షణ



**నారాయణపేట, ఆగస్టు1(జనంసాక్షి):** నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి బోయిన్ పల్లి కోటకొండ గ్రామంలో జల్ సంచయ్-జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ అధికారుల సందర్శించారు. జల్ సంచయ్ జన్ భాగీదారి గ్రామంలో అమలు చేస్తున్న మ్యాజిక్ డ్రైనేజీ, వర్షపు నీటి సంరక్షణ పనులను అధికారుల బృందం పరిశీలించి గ్రామ సర్పంచ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నీటిని కాపాడుదాం భవిష్యత్ తరాలకు అందిద్దాం నీటిని ఎంత పొదువుగా కాపాడుతామో భవిష్యత్ తరాలను కూడా కాపాడుకోవచ్చని తెలిపారు.

# ఒకే ఒక ప్రయాణం... చేరాలిరా క్షేమంగా గమ్యం...

- తెలంగాణ సాంస్కృతిక సారథి టీం పాట రూపంలో ప్రదర్శన
- కౌడిపల్లి ఎస్ఐ అమర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద అవగాహన కార్యక్రమం



**కౌడిపల్లి, ఆగస్టు 01(జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లో శనివారం రోజు ఉదయం తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా టీం ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రయాణికులు రోడ్డు ఎక్కే ముందు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి పాట రూపంలో వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత, ఓటు ప్రాముఖ్యత 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఫామ్ నింపి ఇవ్వాలి. వాతావరణం కారణంగా ఆరుతడి పంటలు వేసుకోవాలనే, తదితర అంశాలపై వారు పాట రూపంలో ప్రజలకి వివరించారు. అనంతరం ఎస్ఐ అమరేందర్ మాట్లాడుతూ ప్రయాణికులు రోడ్డు భద్రత విషయంలో తీసుకోవాల్సిన తగు అంశాలపై వివరించారు. ప్రయాణికులు రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట తీసుకురావాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి, కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్‌బెల్ట్ తప్పక పెట్టుకోవాలని అన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదు, మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామన్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపరాదు. అతి వేగం ప్రాణానికి హానికరం,వాహనాలు అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి ఎదుటి వారికి ఇబ్బంది కలిగించడమే కాకా ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. మిమ్మల్ని నమ్ముకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, భార్య పిల్లలు ఉంటారు. మీరు నడిపే అజాగ్రత్త వల్ల నిండు ప్రాణాలు పోయి కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మెదక్ జిల్లా సభ్యులు కొమ్ముల శేఖర్ గౌడ్, నేనావత్ మదన్ సింగ్, శివొళ్లకృష్ణ, కారంగుల మాధవి, ధరావత్ రాజు, డిక్కొండ భాస్కర్, తండా బిక్షపతితో పాటు పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్, ఆగస్టు 1(జనంసాక్షి):** నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ బోనాల మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, యువత, పెద్దలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలు వంగ రాజేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలే అమృతం

- డాక్టర్. మహేష్ రెడ్డి



**సిద్దిపేట బ్యూరో, (జనంసాక్షి):** పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు తాగించడం ఎంతో శ్రేయస్కరమని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, శిశు రక్ష చిల్డ్రన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ మహేష్ రెడ్డి ఆయన మాట్లాడారు. నేటి నుండి వారం రోజులపాటు తల్లిపాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నపిల్లలకు డబ్బాపాలకంటే తల్లి పాలు ఇవ్వడం ద్వారా వారిలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 1992 నుండి ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవాలుగా జరుపుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈ వారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాఠశాలల్లో తల్లిపాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**అయిజ/రాజోలి ఆగస్టు 1(జనంసాక్షి):** అయిజ మండలంలోని భూంపురం శివారు ప్రాంతంలో శనివారం రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో అయిజ ఎస్ఐ గురుస్వామి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. పోలీసులను గమనించిన కొందరు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు మొత్తం 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,700 నగదు, 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు. మండలంలో పేకాట, జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్‌పై సివిల్ సప్లై అధికారుల కొరడా

- చేగుంట మండలంలో మూడు దుకాణాలపై మెరుపుదాడులు
- 15 గృహ వినియోగ, ఒక వాణిజ్య సిలిండర్ స్వాధీనం



**మెదక్ బ్యూరో, ఆగస్టు 1(జనంసాక్షి):** మెదక్ జిల్లా వ్యాప్తంగా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులతో కలిసి చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న మూడు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వంజరి రాజుకు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రిపేర్ షాప్‌లో 7 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు, అగతదివిటి సురేష్‌కు చెందిన గంగా లైట్ హౌస్ షాప్‌లో 2 గృహ వినియోగ సిలిండర్లు, మహేందర్‌కు చెందిన లక్ష్మీ నరసింహ సీడ్స్ షాప్‌లో 6 గృహ వినియోగ సిలిండర్లు, ఒక వాణిజ్య సిలిండర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
మొత్తం 15 గృహ వినియోగ సిలిండర్లు, ఒక వాణిజ్య సిలిండర్‌ను జప్తు చేసి చేగుంటలోని దేవీ భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు వ్యక్తులపై అత్యవసర వస్తువుల చట్టం-1955లోని సెక్షన్ 6(ఏ) ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా చేగుంట పోలీస్ స్టేషన్‌లో కూడా వారిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి పి.నిత్యానంద్ మాట్లాడుతూ, జిల్లాలో ఎవరైనా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్‌కు పాల్పడినా, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ప్రజల భద్రత దృష్ట్యా అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## నశాముక్త్ భారత్ నిర్మాణమే లక్ష్యం

- మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 'నశా ముక్త్ భారత్ అభియాన్' పోటీలు విజయవంతం




**వనపర్తి బ్యూరో, ఆగస్టు 1(జనంసాక్షి):** యువతలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మేరా యువ భారత్ (మై భారత్), నశా ముక్త్ భారత్ అభియాన్ సంయుక్తంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి "నశా ముక్త్ భారత్ అభియాన్" పోటీలను ఘనంగా నిర్వహించాయి.
ఈ సందర్భంగా నుక్కడ్ నాటకం, దేశభక్తి, చైతన్య గీతాల పోటీలు, వ్యాసరచన, పోస్టర్ రూపకల్పన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా, జిల్లాలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ పృథ్వీరాజ్ సునీత మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత మత్తుకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మత్తు వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను వివరించి, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు. జిల్లా యువజన అధికారి వి.కోటనాయక్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో "నశా ముక్త్ భారత్" ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్రదర్శించిన నుక్కడ్ నాటకం మత్తు వ్యసనాల వల్ల వ్యక్తి, కుటుంబం, సమాజంపై కలిగే దుష్పరిణామాలను హృదయాన్ని హత్తుకునేలా ఆవిష్కరించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్, గజరాజుల తిరుమలేష్, అనిల్, అరవింద్, రాజేష్, కళాశాల అధ్యాపకులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు ఆగస్టు 7 చివరి తేదీ




**నాగర్‌కర్నూల్, ఆగస్టు 1 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు ఆగస్టు 7 చివరి తేదీ అని ప్రిన్సిపల్ మదన్‌మోహన్, అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త అంజయ్య తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులతో పాటు ఐటీఐ లేదా ఏదైనా రెండేళ్ల డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారు కూడా వెంటనే డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఓపెన్ డిగ్రీ విద్యకు రెగ్యులర్ డిగ్రీతో సమాన గుర్తింపు, అవకాశాలు ఉన్నాయని, ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా చదువును మధ్యలో నిలిపివేసిన వారు, గృహిణులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని డిగ్రీలో చేరాలని సూచించారు. అలాగే సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు తప్పనిసరిగా అడ్మిషన్ ఫీజు చెల్లించాలని, లేకపోతే ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అడ్మిషన్ కోసం నేరుగా కళాశాలలో సంప్రదించాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారం కూడా కళాశాల తెరిచి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 73829 29779, 94918 77502 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మద్దూరు ఎస్సై విజయ్‌కుమార్‌కు సన్మానం



**కొత్తపల్లి ,ఆగస్టు 1(జనంసాక్షి):** మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై విజయ్ కుమార్ కు కొత్తపల్లి మండలం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మద్దూర్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు అందుబాటులో ఉండి సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకర్షించారు. ప్రజలకు పోలీస్‌శాఖపై మరింత విశ్వాసం పెంచే విధంగా విధులు నిర్వహించాలని కోరారు. ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండలానికి చెందిన డిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ గంధం వెంకటేష్ నర్సింహారెడ్డి తిరుపతిరెడ్డి రాఘవరెడ్డి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ



**మద్దూరు, ఆగస్టు 1 (జనంసాక్షి):** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల కు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీడి వెంకట్ రాములు, పట్టణ జనరల్ సెక్రెటరీ కే నర్సింలు గౌడ్, జీడి ప్రకాష్, ఉపాధ్యాయులు, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: ఎస్పీ జానికి



**రాజాపూర్, ఆగస్టు 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఫ్లైఓవర్ పనులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కాంట్రాక్టర్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ఎస్పీ జానకీ. ఫ్లైఓవర్ పనుల కారణంగా వాహనదారులకు ఇబ్బంది లేకుండా కాంట్రాక్టర్ వాహనాల క్లియరెన్స్ చేయడానికి ప్రత్యేక కార్మికులను పెట్టాలని, ఎస్పీ కాంట్రాక్టర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జాతీయరహదారి పై జరిగే ప్రమాదాలకు పోలీసులే కారణం అన్నట్టు అందరూ అనుకుంటున్నారు. కానీ కాంట్రాక్టర్ చేసే తప్పుడు చర్యలతో మాకు ఇబ్బంది కలుగుతుంది అని ఎస్పీ జానకీ అన్నారు. జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, స్థానిక ఎస్సై రాజాశేఖర్ పాల్గొన్నారు.

## పుట్టిన శిశువుకు తల్లిపాలే శ్రేష్టకరం: ఏఎన్ఎం గౌసియా



**మల్దకల్, ఆగస్టు 1(జనంసాక్షి):** జన్మించిన శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే శ్రేష్టకరమని ఏఎన్ఎం గౌసియా అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఏఎన్ఎం గౌసియా మాట్లాడుతూ ప్రసవం జరిగిన వెంటనే తల్లి ముర్రుపాలు బిడ్డకు అందడంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలతో పాటు పోషకాహారం అందివ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆగస్టు 1నుండి 7వరకు తల్లిపాలు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వాలి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలితల్లి నుండి వచ్చే మొదటి పసుపు రంగు చిక్కని పాలు కొలొస్ట్రమ్,బిడ్డకు అమృతంతో సమానం తల్లి అనారోగ్యంగా ఉన్నా సరే బిడ్డకు పాలు ఇవ్వవచ్చుతల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుందని, 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని,పోషకాహార లోపంతగ్గుతుందని, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**అచ్చంపేట, ఆగస్టు 1 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని 10వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్వైజర్ సువర్ణ హాజరై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డబ్బా పాల కంటే తల్లిపాలే శిశువులకు అత్యంత శ్రేయస్కరమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిపాలలో పోషకాలు సమృద్ధిగా ఉండటంతో పాటు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. అనంతరం 7నెలల నుండి 3 సంవత్సరాల పిల్లల తల్లులకు గుడ్లు, బాలామృతం, పౌష్టికాహారానికి సంబంధించిన అంగన్‌వాడీ ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హబ్బు వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్ సంధ్య,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## పిహెచ్‌సీలో డిజిటల్ ఎక్స్-రే వ్యవస్థ ప్రారంభం

**రేవల్లి, ఆగస్టు 01(జనంసాక్షి):** గ్రామీణ ప్రజలకు మరింత నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు రేవల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సుమారు రూ. 7లక్షల విలువైన అత్యాధునిక డిజిటల్ ఎక్స్-రే వ్యవస్థను శనివారం మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రులకు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. నూతన డిజిటల్ ఎక్స్-రే వ్యవస్థ ద్వారా వేగవంతమైన, నాణ్యమైన ఎక్స్-రే చిత్రాలు లభించడం వల్ల రోగ నిర్ధారణ మరింత సులభతరం అవుతుందని, ప్రజలు ఇకపై ఈ సేవలను స్థానికంగానే పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నూతన డిజిటల్ ఎక్స్-రే సేవలు అందుబాటులోకి రావడంతో రేవల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన నిర్ధారణ సేవలు అందనున్నాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ రేవల్లి మెడికల్ సూపరింటెండెంట్ డా. పవన్ కుమార్ రెడ్డి, డీసీహెచ్ఎస్ డా. చైతన్య గౌడ్, సర్పంచ్ శ్రీ రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాసం కృష్ణమూర్తి 20వ వర్ధంతి



**అమరచింత, (జనంసాక్షి):** మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. మండల అధ్యక్షులు కె.శంకర్ మాట్లాడుతూ 1921లో నిర్మల్ గ్రామం దేవరుప్పల మండలం జనగామ జిల్లా లో జన్మించిన ఆయన 1ఆగస్టు 2006 మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సంఘశీ రాష్ట్ర అధ్యక్షులు గాను పనిచేయడం జరిగింది. వీర తెలంగాణ పోరాటంలో ఆయన పాత్ర మరిచి పోలే నిదని కొనియాడారు. జనగామ ఇబ్రహీంపట్నం రాచకొండ ప్రాంతల్లో పేదలకు భూములు పంచాలని కూలిరేట్లు పెంచాలని వెట్టి చాకిరీ రద్దుకై అనేక ఉద్యమాలు నిర్వహించి. బ్రతికి ఉన్నంత కాలం నితిగా నిజాయితీగా జీవితాన్ని గడిపి కార్యకర్తలకు ఆదర్శ ప్రాయుడయ్యారు. అయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.భగవంతు, బేక్మశీ కురుమన్న, సుగురు వేణు, గోపాల్, శాంతివర్ధన్, శ్రీను, చింటు పాల్గొన్నారు.

## వైద్యానికి అండగా ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, ఆగస్టు01(జనంసాక్షి):** వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నేత ఉప్పల వెంకటేష్ రూ.30 వేల ఆర్థిక సహాయం అందించారు. కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన మహమూద్ బేగం (సాదిక్ భార్య) కాలు శస్త్రచికిత్స కోసం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అవసర సమయంలో అందించిన ఈ సహాయం తమకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు.

సహాయ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ కల్పన కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ ఖాజా, మల్లేష్, శంకర్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా అమ్మకాలు పెరగాలి

- రైతులు ఆరుతడి పంటలు సాగుచేసేలా ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 1 (జనంసాక్షి);** యూరియాను అధిక మొత్తంలో వినియోగిస్తుండడంతో వ్యవసాయ క్షేత్రాలు సారవంతను కోల్పోతున్నాయని, అన్నదాతలు నానో యూరియా ఎక్కువగా వినియోగించేలా వాటి అమ్మకాలను పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని వెంకటరమణ పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్,, సీడ్స్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు, ఎరువుల విక్రయాలు, వాటి ధరల గురించి దుకాణ యజమానిని అడిగారు. వివిధ స్టాక్ రిజిస్టర్ లను, పలు కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. యూరియాను ఆన్లైన్లో బుక్ చేస్తుండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులు ఎక్కువగా నానో ఏరియా వినియోగించేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురుస్తుండటంతో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన కందులు, కూరగాయలు, తదితర సాగుపై ఎక్కువగా దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. పెస్టిసైడ్స్, సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలని నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఏడీఏ సుబ్బారెడ్డి,ఏవో సురేష్ గౌడ్, ఏఈఓ నరేష్ తదితరులున్నారు.

## సైకిలింగ్ రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరాచిన కేజీబీవీ విద్యార్థులు



**నర్వ,ఆగస్టు1(జనంసాక్షి):** అస్మిత ఖేలో ఇండియా సౌత్ జోన్ కోఆర్డినేటర్ పాషాబై, తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి.విజయ కాంతా రావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో గత నెలలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి 5 కి.మీ.రోడ్డు స్పీడ్ సైక్లింగ్ ఉమెన్స్ పోటీలలో నర్వ మండలం కేంద్రంలో కేజీబీవీ పాఠశాల బాలికలుకె.అవంతి,నందిని,డి.శృతి.అక్షర, సుకన్య,శిరీష,రేఖ స్పందన,త్రివేణి పిఈటి, జుట్ల వెన్నెల ఈ నెల 1న పాఠశాలలో సైకిలింగ్ మహిళ రైడర్స్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం స్పెషల్ ఆఫీసర్ శిరీష సర్టిఫికెట్స్, మెడల్స్,అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ సైకిలింగ్ సర్టిఫికెట్స్ చాలా విలువైనవని ,స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలలో, స్పోర్ట్స్ స్కాలర్షిప్ కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని,వారీ శక్తిని,క్రీడా ప్రతిభను చాటిన సైకిలింగ్ మహిళా రైడర్స్ను అభినందించారు.పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శిరీష మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయిని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తపరిచారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలంను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల ఎస్ఓ శిరీష, పిఈటి త్రివేణి వెన్నెల,సుజాత, విజయలక్ష్మి, సునీత ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## యూపీఎస్ బొప్పెల్లి పాఠశాలపై ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల హాజరు శాతం పెంచాలి
- ఎంఈఓ సి. శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి, ఆగస్టు 01 (జనంసాక్షి):** మండల పరిధిలోని బొప్పల్లి యూపీఎస్ పాఠశాలను మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్‌తో కలిసి ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 72 మంది విద్యార్థులకు గాను 48 మంది మాత్రమే హాజరుకావడంతో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం, ఎఫ్ఆర్ఎస్, ఎల్ఐపీ, ఎఫ్ఎల్ఎన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. పాఠశాల సౌకర్యాలపై గ్రామ పెద్ద మల్లాచారి, ఉపసర్పంచ్ రాజు, ఇతర గ్రామస్తులతో చర్చించి, అసంపూర్తిగా ఉన్న తాగునీటి పనులను పూర్తి చేయడంతో పాటు విద్యార్థుల మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనుమతి లేకుండా గైర్హాజరైన సోషల్ ఉపాధ్యాయుడు సిఫాతుర్ రెహమాన్ ఒక రోజు వేతనాన్ని నిలిపివేయాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి ఎంఈఓ సూచించారు. ఈ తనిఖీలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, సీఆర్పీ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## సంత సముదాయం

# షాప్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, ఆగస్టు1(జనంసాక్షి):** మండల కేంద్రంలో నాబార్డ్ వారిచే 20 లక్షల వ్యయంతో నిర్మాణమైన గ్రామీణ మార్కెట్ సంత సముదాయం షాపులను శనివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుహాజరయ్యారు. గ్రామీణ మార్కెట్ సంత సముదాయపు షాప్‌లను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,సర్పంచ్ చిట్టెమ్మ, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి, రాజారెడ్డి, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, సవరన్న, వీరన్న, వెంకటన్న, మధు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ

# కుటుంబానికి ఆర్థిక సహాయం



**కృష్ణ, అగస్టు 1(జనంసాక్షి):** పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం కృష్ణ మండల కేంద్రం రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, 18 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని ఏ అమ్మాయికైనా, 21 సంవత్సరాలు నిండని ఏ అబ్బాయి కైన వివాహం చేయరాదని అది చట్టరీత్యా నేరమని అన్నారు. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఒక్క అర్హులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, సూపర్డెంట్, అధికారులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయప్ప గౌడ, యువజన అధ్యక్షుడు షేక్ సర్వరాజు, సోమ సంతోష, పల్లే సురేష్, సంతోష్ పాటిల్, వాకిటి నారాయణ, ముడుమల్ తమ్మప్ప, సర్పంచులు నాగేంద్ర, మౌనిష, వివిధ పార్టీల, నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

- జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు
- గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై సూచనలు



**కల్వకుర్తి, ఆగస్టు1(జనంసాక్షి):** జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కల్వకుర్తి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తూ గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేశారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. ఆరు నెలల అనంతరం వయస్సుకు తగిన పోషకాహారాన్ని అందిస్తూ రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాలను అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. తల్లి ఆరోగ్యం, శిశు ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.

# పేట జిల్లాలో పెన్ డౌన్ విజయవంతం



**నారాయణపేట, ఆగస్టు 1(జనంసాక్షి):** పే స్కేల్‌ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా ఉపాధి హామీ ఉద్యోగులు శనివారం జిల్లా డిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట పెన్ డౌన్ నిర్వహించి శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ,ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, పే స్కేల్‌ను ప్రకటించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగు తున్న ఉద్యమంలో భాగం గా నారాయణపేట జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. పే స్కేల్ మా హక్కు–వెంటనే ప్రకటించాలి!" అనే నినాదాలతో ఉద్యోగులు ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు.

## సిద్ధిపేట జిల్లా బీజేపీ

# కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా పరకాల తిరుపతిరెడ్డి

- వరుసగా మూడోసారి నియామకం



**నంగునూరు, ఆగస్టు 1(జనంసాక్షి):** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు పరకాల తిరుపతిరెడ్డి బీజేపీ కిసాన్ మోర్చా సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా వరుసగా మూడోసారి నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆయనపై మరోసారి విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించడం పట్ల జిల్లా బీజేపీ శ్రేణులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ స్థాయి నుంచి రైతు సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసినందుకు గుర్తింపుగా ఈ అవకాశం లభించిందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, రైతు సంక్షేమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో తిరుపతిరెడ్డి సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పరకాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి వరుసగా మూడోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, బస్వాపురం లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి,కార్యకర్తలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులను కించపర్చడాన్ని

# నిరసిస్తూ పేటలో సిఎం దిష్టి బొమ్మ దగ్ధం




**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 1(జనంసాక్షి):** నిరుద్యోగుల కోసం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం పోరాడుతున్న నిరుద్యోగులను సిఎం రేవంత్ రెడ్డి క్రిమినల్స్ అంటూ,అడ్డా మీది కూలీలు అంటూ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బి జె వై ఎంజిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిలో ఉండి విద్యార్థులను క్రిమి నల్స్ అనడం సిగ్గుచేటు అని అన్నారు, రాష్టంలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాల ని,హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రసిడెంట్ మణిశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, మణి మోడీ, ప్రకాష్, చేతన్, శ్రీకాంత్, అరవింద్, అన్వేష్, పోలమోని శివ,కురుమూర్తి యాదవ్, చక్రి, చరణ్దాస్, రవి, వెంకటేష్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి

- స్నేహ కంపెనీ మేనేజర్ భాస్కర్ రెడ్డి



**జడ్చర్ల, ఆగస్టు 1 (జనంసాక్షి):** విద్యార్థులు చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టి, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని స్నేహ కంపెనీ మేనేజర్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు దీని ద్వారా శుద్ధమైన తాగునీటి వసతి సమకూరిందని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతప్ప మాట్లాడుతూ తగినంత నీరు తాగడం వల్ల మెదడు చురుగ్గా పనిచేసి చదువుపై ఏకాగ్రత కుదురుతుందన్నారు. గతంలోనూ స్నేహ ఫౌండేషన్ విద్యార్థులకు పుస్తకాలు, షూస్, బ్యాగ్స్ అందించినట్లు గుర్తుచేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు భాస్కర్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. గ్రామ సర్పంచ్ బండారు గిరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు ఎప్పుడూ ముందుంటామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ రవికిరణ్, వార్డు సభ్యులు మల్లికార్జున్ యాదవ్, ఖదీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం..

- లాఠీలతో యువత గొంతును అణచలేరు
- విద్యార్థులు, యువమోర్చా కార్యకర్తలపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రశ్నించే యువత గొంతును లాఠీలతో అణచివేయడం ప్రజాస్వామ్యమా
- విద్యార్థులపై లాఠీచార్జ్‌పై భగ్గుమన్న బీజేపీ..
- విద్యార్థులపై వ్యాఖ్యలపై సీఎం క్షమాపణ చెప్పాలి: భండారి శాంతికుమార్



**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 1 (జనం సాక్షి):** విద్యార్థులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన సందర్భంగా విద్యార్థులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరమా? నిరసన తెలపడం నేరమా తమ హక్కులు, ఆత్మగౌరవం కోసం గొంతెత్తిన విద్యార్థులు, యువతకు సమాధానం చెప్పాలి అంతేగానీ ప్రభుత్వం వారిపై లాఠీలతో పోలీసులు జులుం ప్రదర్శించడం అత్యంత దురదృష్టకరం.

మహబూబ్‌నగర్‌లో విద్యార్థులు, బీజేవైఎం కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం. లాఠీలతో యువత గొంతును అణచివేయలేరు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే వారిపై పోలీసు అహంకారంతో అధికార బలాన్ని ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని శాంతికుమార్ మండిపడ్డారు. యువత అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి తప్ప, పోలీసు బలంతో వారి గొంతును అణచివేయాలని చూడకూడదు. అధికారం శాశ్వతం కాదు. లాఠీచార్జ్ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు.

విద్యార్థులపై చేసిన వ్యాఖ్యల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి లోకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల హక్కులను కాపాడే విషయంలో బీజేపీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. యువత గొంతుకగా నిలబడి ప్రజాస్వామ్య బద్ధంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. లాఠీలతో ఉద్యమాలను ఆపగలమని భావిస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వ భ్రమ మాత్రమే. అని భండారి శాంతికుమార్ స్పష్టం చేశారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా.. ప్రతి తల్లి అందించాలి

- అధికంగా ఉన్న తల్లిపాలను దాత్రి మిల్క్ బ్యాంక్‌కు దానం చేయాలి
- పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ప్రారంభించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 1 (జనంసాక్షి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2026 సందర్భంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారమని అన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం వయస్సుకు తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలోని ప్రతి కుటుంబానికి విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ తల్లిపాలను ప్రోత్సహించేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణలో తల్లిపాలు అత్యంత కీలకమైనవని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు.తల్లి పాలు శిశువుకు సరిపోను పట్టిన తర్వాత ఎక్కువగా ఉంటే వృథా చేయకుండా “సుషేనా ఫౌండేషన్, దాత్రి మిల్క్ బ్యాంకుకు డొనేట్ చెయ్యాలని, ఇట్టి తల్లిపాలు తాగించే అవకాశము లేని శిశువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లకార్డులు, నినాదాలతో సాగిన ర్యాలీలో తల్లులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక విద్యార్థి ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

- పాఠశాల అదనపు గదులు, సైన్స్‌లాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, ఆగస్టు1(జనంసాక్షి):** మండల కేంద్రంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత  పాఠశాలలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతిగది, సైన్స్ ల్యాబ్ ను శనివారము గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హాజరై ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుండి మండలానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎమ్మెల్యే  సమక్షంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి చే విద్యార్థులకు సైకిల్ పంపిణీ త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు.పాఠశాల అభివృద్ధిలో పెండింగ్లో ఉన్న తరగతి గదులను ప్లాస్టింగ్ కోసం సింగల్ విండోఛైర్మెన్ తిమ్మారెడ్డి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్దకల్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులు మండల టాపర్ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు చదివితే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాల దీటుగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని, చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జరుగుతుందని తెలపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలలో అత్యున్నత స్థానాలలో ఉన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ చదువుకొని నేడు ఎమ్మెల్యేగా ఉన్నాను. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాల చదివించాలి ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్యను అందజేయడం జరిగిందన్నారు.త్వరలో ఎంబీఏ కాలేజీ కూడా మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని, కె.టి దొడ్డి మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూలు మంజూరు చేయడం జరిగింది అన్నారు.పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండోఛైర్మెన్ తిమ్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ రామన్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి,మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్,జిల్లా  సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,  మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, తాసిల్దార్ ఝాన్సీరాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ శిక్షణ ముగింపు



**తెలకపల్లి, ఆగస్టు 01 (జనంసాక్షి):** మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు గత వారం రోజులుగా నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ శిక్షణ శనివారంతో ముగిసినట్లు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులకు రెండు విడతలుగా శిక్షణ నిర్వహించామన్నారు. తొలి విడత జూలై 27 నుంచి 29 వరకు, రెండో విడత జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు కొనసాగింది. శిక్షణలో రమేష్, కావ్య, జైపాల్, రాజశేఖర్‌లు రిసోర్స్ పర్సన్లుగా (ఆర్‌పీలు) వ్యవహరించి పలు విద్యా అంశాలపై అవగాహన కల్పించారు. ముగింపు సమావేశంలో కార్వంగ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, శిక్షణలో పొందిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించి బోధనను మరింత మెరుగుపరచాలని కోరారు. మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను ఈ విద్యా సంవత్సరంలో తరగతి గదిలో అమలు చేయాలని, విద్యార్థుల్లో చదవడం, రాయడం, ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలు (ఎఫ్ఎల్ఎన్) పెంపొందేలా కృషి చేయాలని సూచించారు. అలాగే అన్ని నివేదికలను సకాలంలో పంపించడంతో పాటు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగ కలిసిన మద్దూర్ ఎస్సై



**మద్దూరు, ఆగస్టు1(జనంసాక్షి):** మద్దూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ విజయ్ కుమార్ శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్ఓ విజయ్ కుమార్‌కు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ప్రజలకు సత్వర, పారదర్శకమైన పోలీసు సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# ఆగస్టు 6 నుంచి సీపీఐ పాదయాత్రలు

- జిల్లా కార్యవర్గ సభ్యులు భాగీ కృష్ణయ్య



**జడ్చర్ల, ఆగస్టు 1 (జనంసాక్షి):** దేశంలో అమలవుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఆగస్టు 6 నుంచి 14 వరకు జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాగీ కృష్ణయ్య తెలిపారు. శనివారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ ఆవరణలో సీపీఐ నాయకులు పాదయాత్ర ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో నిరుద్యోగం, వస్తువుల ధరల పెరుగుదల విపరీతంగా పెరిగిపోయాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోయిందని విమర్శించారు. విద్యార్థి, యువత ఉద్యమాలను అణచివేయాలని చూడటం దుర్మార్గమని, అయోధ్య రామమందిరంలో జరిగిన బంగారు చోరీలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం దిగిపో మార్పు కావాలి నినాదంతో ప్రతి గ్రామానికి పాదయాత్ర చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలీం, మహేష్, కొండయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు లక్ష్యం

- పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి



**మాగనూర్, (జనంసాక్షి):** ఉపాధ్యాయుల సంక్షేమనే పి ఆర్ టి యు లక్ష్యం అని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మాగనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూర్ ఎంపీయుపిఎస్ కొత్తపల్లి ఎంపీపీ ఎస్ వాడ్వాట్ మాగనూర్ తదితర పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ నిరంతరము ఉపాధ్యాయు ల సంక్షేమము, శ్రేయస్సు కోసము పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం నరసింహారెడ్డి కోట్ల శ్రీనివాసులు మండల శాఖ అధ్యక్షులు బలరాం ప్రధాన కార్యదర్శి ఈ తిమ్మన్న గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సంధ్య జిల్లా ఉపాధ్యక్షురాలు హిందువు రాణి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ సీనియర్ సభ్యులు పురుషోత్తం ప్రాణే చారి శ్రీనివాసులు రాజిరెడ్డి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ధైర్యంగా ఎదుర్కొవాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిహారిక

**జడ్చర్ల, ఆగస్టు 1 (జనంసాక్షి):** విద్యార్థులు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొవాలని జడ్చర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిహారిక పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జడ్చర్ల పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్ లో మండల స్థాయి లీగల్ లిటరసీ క్యాంపును శనివారం నిర్వహించారు.  కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిహారిక మాట్లాడుతూ బాలల హక్కులు, చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని, ఇబ్బందులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారులకు తెలియజేసి సాయం పొందాలని సూచించారు. మాదక ద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు, మహిళలు, బాలల రక్షణ చట్టాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాదిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ మాలిక్  షాకిర్, అడ్వకేట్ రమేష్, సాహితి రెడ్డి, అబ్దుల్ హాజీ, రావూఫ్, న్యాయ సేవా సంస్థ సిబ్బంది, ఎస్.ఐ, మండల విద్యాధికారి కె. మంజులా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, హారిణి, అశోక్, శిల్ప, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రేషన్ కార్డ్ ఈ-కేవైసీ కష్టతరం

- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల వద్దనే ఇ-కేవైసీ పూర్తి చేయాలి
- విద్యార్థుల చదువులకు అంతరాయం కలగకుండా చూడాలి
- పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె.వెంకటపతి రాజు డిమాండ్



**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి):** రేషన్ కార్డుల ఇ-కేవైసీ ప్రక్రియ కోసం హాస్టళ్లలో ఉంటూ చదువు కుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి నివాస హాస్టళ్ల వద్దనే ఈ ప్రక్రియను పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె.వెంకటపతి రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డుల ఇ-కేవైసీ గడువును ఈనెల చివరి వరకు పొడిగించినప్పటికీ, వివిధ ప్రాంతాలలోని గురుకుల పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు ఇది పెద్ద సమస్యగా మారిందన్నారు. ఇ-కేవైసీ కోసం ఒకేసారి విద్యార్థులను స్వగ్రామాలకు పంపించడం కుదరదని గురుకుల ప్రిన్సిపాళ్లు స్పష్టం చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల చదువులకు విఘాతం కలగకుండా ఉండాలంటే వందలాది మంది విద్యార్థులు ఒకేచోట ఉండే గురుకులాలు, హాస్టళ్ల వద్దకే స్థానిక రేషన్ డీలర్లను కేటాయించి ఇ-కేవైసీ పూర్తి చేయించేలా ప్రభుత్వం తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పుడమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్, శ్రీనివాస్, కోరి పవన్, దేవకినందన్, అరవింద్, సాయివిశాల్, నాని తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మహాధర్నాకు భారీగా తరలిన తపస్ శ్రేణులు



**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి):** గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నా కు మక్తల్ నుండి ఉపాధ్యాయ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ?ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహ, రాకేష్, గౌరవాధ్యక్షులు నర్సిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ సమస్యలపై ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా స్పందించకపోవడం వల్లే ఉద్యమబాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని, ఉమ్మడి ఉద్యమాలతోనే ప్రభుత్వం దిగివస్తుందని స్పష్టం చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌రాములు, ప్రహ్లాద్, మాగనూర్ అధ్యక్ష కార్యదర్శులు బాబురెడ్డి, సురేష్, కృష్ణ, అధ్యక్ష కార్యదర్శులు రమేష్, మోహన్, మక్తల్ మండల తపస్ బాధ్యులు ఆంజనేయులు, వెంకటయ్య, రామాంజనేయులు, రాముగౌడ్, రాజాంజనేయులు, అనిల్ రెడ్డి, జగదీష్, రవీందర్ రెడ్డి, ప్రవర్ధన్ రెడ్డి, సురేష్, రాములు, నరేందర్, అశోక్ గౌడ్, శివరాజ్, కుబేర నర్సింహా, వెంకటేష్, సోంనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే చిన్నారులకు శ్రీరామరక్ష

- దాసర్‌దొడ్డిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**మక్తల్, ఆగస్టు 01 (జనంసాక్షి):** ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల పిలుపులో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మక్తల్ మండలం దాసర్‌దొడ్డి గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి భగత్ సింగ్ చౌక్ మీదుగా ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొని డబ్బా పాలు వద్దు – తల్లిపాలే ముద్దు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని, మొదటి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. గర్భిణులు గర్భం దాల్చినప్పటి నుంచే పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, పండ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. అలాగే 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా ఇమ్యునైజేషన్ (టీకాలు) వేయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరవింద్, ఏఎన్ఎం వేదవతి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు బసవలింగమ్మ, సువర్ణ, చందాపూర్ అంగన్వాడి టీచర్ విజయమ్మ, తిరుమలాపూర్ టీచర్ నాగేంద్రమ్మ, ఆశా వర్కర్లు పార్వతమ్మ, జి. వెంకటమ్మ, హెల్పర్లు కవిత, లక్ష్మి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్..

- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై బీజేవైఎం రాష్ట్రవ్యాప్త నిరసన..
- పాలమూరులో ఉద్రిక్తం.. పలువురు అరెస్ట్





**మహబుబ్‌నగర్ బ్యూరో, ఆగస్ట్ 01(జనంసాక్షి):** విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో శనివారం భారీ ఎత్తున ఆందోళన చేపట్టింది. తెలంగాణ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సిఎం దిష్టిబొమ్మను తెలంగాణ చౌరస్తాలో దహనం చేసేందుకు ప్రయత్నించిన సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకారులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు విచక్షణ రహితంగా లాఠీచార్జ్ నిర్వహించారు. ఒక దశలో సిఐ లాఠీ పట్టుకుని వెంటాడి వెంటాడి లాఠీచార్జ్ చేశారని, దీంతో నిరసనలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు, పలువురు విద్యార్థులు, స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. దీనికి నిరసనగా విద్యార్థులు పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. కొంతసేపు తెలంగాణ చౌరస్తా చుట్టుపక్క పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ట్రాఫిక్‌కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చిన పోలీసులు పలువురు విద్యార్థులు, బీజేవైఎం కార్యకర్తలను అదుపులోకి తీసుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను విస్మరిస్తోందని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, పెండింగ్ నోటిఫికేషన్ల విడుదల వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేవైఎం నాయకులు కోరారు. ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతుండగా, జిల్లాలో పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

## డ్రగ్స్ రహిత భారత నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

### జిల్లా యువజన అధికారి వి.కోట నాయక్




**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనంసాక్షి);** డ్రగ్స్ రహిత భారత నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని జిల్లా యువజన అధికారి వి.కోట నాయక్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో,నశా ముక్త్ భారత్ అభియాన్--మేరా యువ భారత్ సంయుక్తంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎంఏఎల్డీ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం మత్తు రహిత సమాజ నిర్మాణమేనని అన్నారు.దేశ భవిష్యత్తు అయిన యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు.మత్తు వ్యసనాలు వ్యక్తి, కుటుంబం,సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. యువత తమ లక్ష్యాల సాధనకు కృషి చేస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో నశా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. యువతలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు నుక్కడ్ నాటకం, పాటలు, వ్యాసరచన,పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు.

ఇందులో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా,జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ శివకృష్ణ,కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ పాషా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కర్, అధ్యాపకులు సురేందర్ రెడ్డి, డా.కర్ణాకర్, వివిధ కళాశాలల అధ్యాపకులు, యువత,విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎచ్‌ఎం, ఉపాధ్యాయులకు
## అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటన దరఖాస్తులకు ఆహ్వానం

**నారాయణపేట, ఆగస్టు 1(జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ వినూత్న బోధన, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటన లో పాల్గొనేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమా న్ని పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

జిల్లాకు వివిధ కేటగిరీలలో మొత్తం 5 మంది ఎంపిక చేయబడతారనీ తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన ఎంపిక కమిటీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తుందన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలను తప్పనిసరిగా కలిగి ఉండాలనీ.ప్రభుత్వ జిల్లా పరిషత్ / మండల పరిషత్ / తెలంగాణ గురుకుల / తెలంగాణ మోడల్ పాఠశాలలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మాత్రమే అర్హులు అని తెలిపారు.సంబంధిత కేడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస సేవా అర్హత కలిగి ఉండాల న్నారు.గతంలో అంతర్జా తీయ ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొనని వారు ఉండాల న్నారు.సేవా రికార్డు సంతృప్తికరంగా ఉండాలనీ బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాల అభివృద్ధి, సమాజ భాగస్వామ్యం, అకడమిక్ నాయకత్వం వంటి అంశాలలో విశేష కృషి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ తెలిపారు.

కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన నిబద్ధత, సృజనాత్మకత, విద్యా రంగంలో చేసిన ప్రత్యేక కృషి తదితర అంశాలను కూడా ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటారన్నారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాలో తమ సేవా వివరాలు, అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, సాధించిన విజయాలకు సంబంధించిన ఆధారాలను జతచేసి నేటి నుంచి 5వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నారాయణపేటలో సమర్పించాలనీ సూచించారు.దరఖాస్తుల పరిశీలన, ధ్రువపత్రాల నిర్ధారణ ఈ నెల 5న జిల్లాస్థాయి ఎంపిక కమిటీ చేస్తుందని ఇంటర్వ్యూ 6న నిర్వహించి ఎంపికైన అభ్యర్థుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయబడతాయనీ తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను జతపరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 1 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి జూలై 31 వరకు నిర్వహించిన XIIవ ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా పూర్త యిందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.

గద్వాల,అలంపూర్ శాసనసభ నియోజకవర్గాల వారీగా ఒకొక్క శాసన సభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి హోటళ్ల, వర్క్‌షాపులు, పరిశ్రమలు,వాణిజ్య సంస్థలు,దుకాణాలు, ఇతర ఉపాధి కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

XIIవ ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా మొత్తం 35 ఎఫ్ఐఆర్‌లు, చట్టపరమైన కేసులు నమోదు చేసి, బాల కార్మికత్వాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 113 మంది బాలబాలికలను గుర్తించి రక్షించి నట్లు వెల్లడించారు. రక్షించిన వారిలో 109 మంది బాలురు, 4 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. వీరిలో 91 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు కాగా, 22 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా 14 సంవత్సరాల లోపు వయస్సు గల 12 మంది చిన్నారులను పనిలో పెట్టుకున్న యజమానులపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 34 మంది బాలబాలికలను పనిలో పెట్టుకున్న 24 మంది యజమానులపై జిల్లా కార్మిక శాఖ ద్వారా ఐఆర్ నమోదు చేసి, చట్టప్రకారం జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. మరికొంతమంది పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి లేదా సొంత కుటుంబ వ్యాపారాల్లో పనిచేస్తున్నట్లు గుర్తించడంతో వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచామని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లల ను తిరిగి విద్యాభ్యాసం వైపు మళ్లించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పా రు. ఈ ఆపరేషన్‌లో టీమ్-ఏ తరపున ఎస్ఐ శేఖర్,పోలీసు సిబ్బంది, లేబర్‌శాఖ, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, ఆర్వీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే టీమ్-బి తరపున ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది, లేబర్ శాఖ, డీసీపీయూ, చైల్డ్హెల్ప్‌లైన్-1098,ఎన్‌జీవో ప్రతినిధులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.

# విశ్వశాంతి యాగంలో ఎంపీ మల్లు రవి

- దైవచింతనతోనే మనశ్శాంతి: ఎంపీ
- లోకక్షేమం కోసం మహాయాగం నిర్వహణ



**కల్వకుర్తి, ఆగస్టు 1(జనంసాక్షి):** సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవచింతనతో జీవిస్తే మనశ్శాంతితో పాటు దైవానుగ్రహం లభిస్తుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగంలో శనివారం ఆయన పాల్గొన్నారు. యాగశాలను సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలనే సంకల్పంతో మహాయాగం నిర్వహించడం అభినందనీయమన్నారు.దైవకృపతో ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యం లో జరుగుతున్న యాగం సమాజానికి శుభఫలితాలను అందించాలని కోరారు.ఉదయం నవగ్రహ,నక్షత్ర, సరస్వతి పూజలు, జపాలు, పారాయణాలు, శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ హోమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల-ఆనంద్‌కుమార్ దంపతులు హోమంలో పాల్గొన్నారు.డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,కాయితి విజయ్‌కుమార్ రెడ్డి, జూలూరు రమేష్‌బాబు, పుస్తకాల రాహుల్,ఆర్యవైశ్య మహాసభ నాయకులు,యాగ నిర్వా హకులు, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల వీక్లీ పరేడ్: ఆర్ఐ నరసింహ



**నారాయణపేట ఆగస్టు 1(జనం సాక్షి):**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఆర్ఐ నరసింహ ఆధ్వర్యంలో వారాంత పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దారుఢ్యం, వృత్తి నైపు ణ్యాలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో వివిధ రకాల డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించారు.

పరేడ్‌లో భాగంగా పోలీసు సిబ్బందికి యూనిఫాం నీట్ టర్న్అవుట్, ఫుట్ డ్రిల్,ఆర్మ్స్ డ్రిల్, వెపన్స్ హ్యాండ్లింగ్,కవాతు విధానాలు,ఆదేశాల అమలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.ప్రతి పోలీసు సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేలా ఇలాంటి పరేడ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహ మాట్లా డుతూ.. పోలీసు శాఖలో క్రమశిక్షణ అత్యంత కీలకమని అన్నారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. యూనిఫాం పరిశుభ్రత, విధి నిర్వహణలో నిబద్ధత, ఆయుధాల నిర్వహణలో నైపుణ్యం, శారీరక దృఢత్వం ప్రతి పోలీసుకు తప్పనిసరి లక్షణాలని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐలు రమేష్, విజయ్ కుమార్, సతీష్ రెడ్డి, శివ శంకర్, శ్వేత, శిరీష, మహేశ్వరి, సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే ముందుకు

- ఈ నెల 3న టియుడబ్ల్యూ జే (ఐ జేయు)జిల్లా కార్యవర్గ సమావేశం
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డి, ఆగస్టు 01(జనంసాక్షి):**జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తీయుడబ్ల్యూజే (ఐజేయు) పనిచేస్తుందని ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూ జే (ఐజేయు) నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయించడంతో పాటు... వాటిని మండల స్థాయి గ్రామీణ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం ఇచ్చే విధంగా పోరాటం చేశామన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో... నేడు తెలంగాణలో కూడా జర్నలిస్టుల అభివృద్ధికి, సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్న సంఘంగా ఉన్నామని బండారు యాదగిరి వివరించారు. సదాశివపేటలో ఈ నెల 3 సోమవారం జరిగే జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ హాజరవుతున్నారని వివరించారు. ఈ సమావేశంలో అనేక విషయాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం సాధించేందుకు చర్చిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు మంజూరు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ని నియోజకవర్గస్థాయి కమిటీల ఏర్పాటు గురించి చర్చిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమము, అభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై కూడా ఈ సమావేశంలో కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆధునిక విద్యకు శ్రీకారం.. నంచర్లలో పాఠశాలలో ఏఐ ల్యాబ్ ప్రారంభం

- విద్యా నాణ్యతే లక్ష్యం..మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజునాయక్



**మహమ్మదాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థు లకు చేరువ చేసే లక్ష్యంతో నంచర్ల ప్రాథమిక పాఠశాలలో కంప్యూ టర్ ఆధారిత ఏఐ-ఏఎక్స్ఎల్ ల్యాబ్ను కాంప్లెక్స్ జీహెచ్ఎం సురేందర్ రెడ్డి,విద్యాధికారి ఎంఈఓ రాజనాయక్ ప్రారంభించారు.ఈల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,సాంకేతిక నైపుణ్యాలు పెంపొందే అవకాశం ఉందని ఎంఈఓ రాజు నాయక్ తెలిపారు.

**ఆకస్మికంగా స్థానిక కేజీబీవీ తనిఖీ..**

స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా ఎంఈఓ రాజునాయక్, సందర్శించారు. ఉదయం ప్రార్థనలో పాల్గొని విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా సూచనలు చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుదలకు సమష్టిగా కృషి చేయాలని,ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసేలా బోధన కొనసాగించాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడిన మండల విద్యాధికారి విద్యార్థుల సమస్యలు,తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



**వర్షాకాలంలో తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలి...**

వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు,వారి ఆరోగ్యం,భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.అనంతరం మండల పరిధిలోని ముందలితాండ, నంచర్ల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల చద వడం,రాయడం, గణిత సామర్థ్యాలను పరిశీలిం చారు. విద్యార్థుల అభ్యాస స్థాయిపై ఉపాధ్యా యులతో సమీక్ష నిర్వహించి అవసర మైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గాయత్రిదేవి,మండల అధ్యక్షుడు కే.ఎం.నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భిక్షపతి, ఉపసర్పంచ్, చెన్నారెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జనంసాక్షి కథనంతో కదిలిన యంత్రాంగం..!



**రామాయంపేట, ఆగస్టు 1 (జనంసాక్షి):** రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని సిద్దిపేట ప్రధాన రోడ్డుపై నెలల తరబడి ఏర్పడిన గుంతలు ప్రజలకు నరకయాతనగా మారాయి. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి వాటి లోతు తెలియక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవు తుండగా, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను 'జనం సాక్షి' పత్రిక ప్రజల తరఫున ప్రధానంగా వెలుగులోకి తీసుకురావడంతో మున్సిపల్ పాలకులు స్పందించారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో గుంతలను పూడ్చించి రహదారిని వాహనాల రాకపోకలకు అనువుగా మార్చారు. దీంతో స్థానికులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తే అధికారులు స్పందించాల్సిందేనని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. అయితే గుంతలు పూడ్చడంతో బాధ్యత ముగిసిందని భావించకుండా, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్దిపేట రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టి నాణ్యమైన రహదారిని నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 'జనం సాక్షి' కథనంతో స్పందించిన మున్సిపల్ పాలకులకు స్థానికులు అభినందనలు తెలుపుతూనే, పట్టణంలోని మిగిలిన శిథిల రహదారులపై కూడా ఇదే తరహాలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆస్తులు కాదు.. పిల్లలకు ఉన్నత విద్యను అందించండి



సర్పంచు నుంచే వచ్చా ప్రజా సమస్యలు తెలుసు
నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదు
మిషన్ భగీరథపై తీవ్ర విమర్శలు అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం
ఏఈ, ఎంఈఓలకు మెమోలు జారీ చేయాలని ఆదేశాలు

**రేవల్లి, ఆగస్టు 01 (జనంసాక్షి):** రేవల్లి, ఏదుల మండల సర్వసభ్య సమావేశాల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల పనితీరుపై విస్తృతంగా సమీక్షించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులే ప్రత్యక్షంగా సభ దృష్టికి తీసుకొస్తున్నారని, అందువల్ల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

**సకాలంలో ఎరువులు సరఫరా చేయాలి...**

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని యూరియా పంపిణీలో ఆన్‌లైన్ సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే పరిష్కారం చూపాలని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. అవసరమైన సమయంలో రైతులకు యూరియా, ఎరువులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఎల్‌నినోను ఎదుర్కోవాలి...**

ఇంకుడు గుంతలు ఫార్మ్ పాండ్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేపట్టాలి ఎల్నీనో వంటి పరిస్థితులను అధిగమించాలంటే ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు నిర్మించుకోవాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, ఈ కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**విద్యే శాశ్వత ఆస్తి - ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం...**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంతో అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి అత్యాధునిక సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆస్తులు కాదు... పిల్లలకు అందించే ఉన్నత విద్యే జీవితాంతం నిలిచే సంపద అని ఎమ్మెల్యే మేఘ రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

**వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే సహించం...**

వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

**విద్యుత్ రంగానికి పెద్దపీట...**

విద్యుత్ రంగంలో రూ.180 కోట్ల అభివృద్ధి పనులు వనపర్తి నియోజకవర్గంలో గత 30 నెలల్లో విద్యుత్ శాఖ ద్వారా రూ.140 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో రూ.40 కోట్ల పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ నిధులు సాధించిన నియోజకవర్గాల్లో వనపర్తి మూడో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆదేశించారు. మట్టి, ఇసుక తరలింపులో ఎలాంటి ఆంక్షలు విధించవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రమే నిర్మాణానికి అనుమతి పత్రంగా పరిగణించి అన్నిశాఖలు సహకరించాలని సూచించారు.

**మిషన్ భగీరథపై తీవ్ర విమర్శలు: అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసినప్పటికీ నేటికీ గ్రామాల్లో తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. ఇప్పటికీ పాత బోర్లు, పైప్‌లైన్ల ద్వారానే అనేక గ్రామాలకు తాగునీరు అందుతోందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ప్రజలకు కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వానికి "కమిషన్ భగీరథ" గా మిగిలిపోయిందని విమర్శించారు.

**భూభారతి సమస్యలు త్వరగా పరిష్కరించాలి...**

భూభారతితో రైతుల భూ సమస్యలకు వేగవంతమైన పరిష్కారం ధరణి పోర్టల్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి ద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తోందని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**పశు వైద్యులు అందుబాటులో ఉండాలి...**

పశువైద్య సేవలు గ్రామస్థాయిలో అందుబాటులో ఉండాలి పశువైద్య అధికారులు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి పశువులకు అవసరమైన వైద్యం, మందులు, గడ్డి విత్తనాలు సకాలంలో అందించాలని సూచించారు.

**45 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు - గైర్హాజరైన అధికారులపై చర్యలు...**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి 45 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరయ్యే లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై మెమోలు జారీ చేసి అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ, ఎంఈఓలకు మెమోలు జారీ చేయాలని కూడా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మార్కెట్ యార్డ్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాయపడిన మండల పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాల్‌పేట, ఆగస్టు 1 (జనంసాక్షి):** గోపాల్‌పేట మండల పార్టీ అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు, ఆయన తనయుడు మహేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి, అధైర్యపడవద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం బాలరాజును ఫోన్‌లో కూడా పరామర్శించి, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ పద్మమ్మతో మాట్లాడి చికిత్సపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, తిరుపతయ్య, భాస్కర్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్, రాజేష్ గౌడ్, చంద్రశేఖర్, మన్యం నాయక్, మొహమ్మద్ మతీన్, గాజుల శ్రీనివాసులు, బాబు, వెంకటస్వామి, బావన్న, బాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ పూర్తి



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 1(జనంసాక్షి):** పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆపరేషన్స్ మేనేజర్ విజేందర్ రెడ్డి, కారిడార్ మేనేజర్ నాగరాజు, పిపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, సెంటర్ హెడ్ నవీన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ట్రైనర్లు ప్రశాంత్, హారిక కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి మంచి ఉద్యోగాల్లో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పిపల్ ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా విద్యార్థుల భవిష్యత్ విజయాలను ఆకాంక్షించారు. అర్హత: పదవ తరగతి ఉత్తీర్ణత. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పిపల్ ట్రీ ఫౌండేషన్, బృందావన్ కాలనీ, సంగారెడ్డి కార్యాలయం ఫోన్ నంబర్: 6309417288 సంప్రదించాలని సూచించారు.

# వైభవంగా గీతం 17వ స్నాతకోత్సవం

- 1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రాజమౌళి









**పటాన్చెరు, ఆగస్టు 01 (జనంసాక్షి):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన 17వ స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు 1532 మంది అండర్ గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 86 మంది పీహెచ్.డీ. స్కాలర్లు పట్టాలు ప్రదానం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ చలన చిత్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గీతం అధ్యక్షుడు-విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు ఎం. శ్రీభరత్ అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా మహాత్మా గాంధీ విగ్రహానికి, గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, చేనేత రంగంలో విశేష కృషి, భారతదేశపు గొప్ప వస్త్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో అందించిన సేవలకు గుర్తింపుగా, భారతీయ చేనేత కళాకారుడు శ్రీ గజం గోవర్దనకు గీతం గౌరవ డాక్టరేట్ (డీ.లిట్) ప్రదానం చేసింది. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 17 బంగారు పతకాలను అందజేశారు. బీ.టెక్.లోని అన్ని విభాగాలలో టాపర్ గా నిలవడంతో పాటు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించిన డిగుడాడి ప్రణవ్ రాహుల్ ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకున్నారు. అలాగే, పరిశోధన, ఆవిష్కరణల రంగంలో గణనీయమైన కృషి చేసిన 86 మంది పరిశోధక విద్యార్థుల (పీహెచ్.డీ. స్కాలర్ల)కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా రాజమౌళి స్నాతకులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తత్వాన్ని గుర్తుచేస్తూ పట్టభద్రులను ఉత్తేజపరిచారు. అచంచలమైన అంకితభావం, అభిరుచి, కఠోర శ్రమ ద్వారా తాము ఎంచుకున్న రంగాలలో శ్రేష్ఠతను సాధించాలని సూచించారు. ప్రతి ప్రయత్నాన్ని నిబద్ధతతో, లక్ష్యంతో కొనసాగించాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. తన అధ్యక్షోపన్యాసంలో, శ్రీభరత్ పట్టభద్రులైన విద్యార్థులు అభినందిస్తూ, విజయానికి ఏడు మార్గదర్శక సూత్రాలను వివరిస్తూ రాజమౌళి సందేశాన్ని పునరుద్ఘాటించారు. పెద్ద కలలు కనండి, మిమ్మల్ని మీరు నమ్మండి, గొప్ప వ్యక్తులతో కలిసి ఉండండి. మీ లక్ష్యాల పట్ల అభిరుచితో నిబద్ధతతో ఉండండి. నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ ఉండండి. వినయంగా ఉండండి, ఇచ్చిన మాటను ఎల్లప్పుడూ నిలబెట్టుకోండి అని సలహా ఇచ్చారు. అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, పట్టభద్రులైన విద్యార్థులు నైతిక ప్రవర్తన, వృత్తిపరమైన నైపుణ్యం, దేశ నిర్మాణానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు.